నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 30, జూలై 2023 16 పేజీలు



## జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



8లో...

అసెంబ్లీ ఎన్నికల సిబ్బంది నియామకానికి

# కసరత్తు

- ఈసారి పరిగణనలోకి 45 అంశాలు
- వివరాల సేకరణలో అధికారులు

ప్రభాతవార్త-నల్లగొండ : అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ విధులను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఆయా జిల్లాల్లో కలెక్టర్ల ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల మానవ వనరుల నోడల్ అధికారులు ఇప్పటికే అన్ని శాఖలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రత్యేకంగా రూపొందించిన నమూనా పత్రం జారీ చేశారు. దీంతో అన్ని విభాగాల్లో సమాచార సేకరణ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది.

2లో...



## కాంగ్రెస్‌తోనే నా ప్రయాణం

పార్టీ మార్పు ప్రచారంపై స్పష్టత ఇచ్చిన ఉత్తమ్



9లో...

## ప్లాస్టిక్‌తో తయారు చేసే ఇటుకలు, టైల్స్ పై ఎక్కువ ప్రచారం చేయాలి : జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్

సూర్యాపేట, ప్రభాతవార్త: శనివారం పట్టణంలోని జాముని నగర్ కంపోస్టు యార్డ్ ను తనిఖీ చేశారు.

9లో...



# పల్లె వెలుగులో టి9 - 30 టిక్కెట్ అమలు

- రూ. 50కే 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం
- ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆర్‌టిసి అధికారుల చర్యలు



ప్రభాతవార్త, సూర్యాపేట : ఆదాయాన్ని పెంచుకునేందుకు టిఎస్‌ఆర్‌టిసి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే పలువురికి ఉచిత బస్‌పాస్‌లు, కొందరికి రాయితీపై బస్సుల్లో ప్రయాణించేందుకు సౌకర్యాలు కల్పించారు. ప్రైవేట్ వాహనాలతో ఆర్‌టిసి ఆదాయానికి గండి పడుతుంది. రోజు రోజుకు ప్రైవేట్ వాహనాల సంఖ్య పెరుగుతుంది. ప్రయాణీకులు కూడా అనుకున్న సమయానికి గమ్యస్థానానికి చేరుకునేందుకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్‌టిసి ఆదాయానికి గండి పడుతుంది. ప్రైవేట్ వాహనాల జోరుకు కళ్లెం వేసేందుకే ఆర్‌టిసి నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుడుతుంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు సకాలంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్సులను నడపలేకపోతుంది. గ్రామీణ ప్రాంతాల నుండి ఆశించిన ఆదాయం రాకపోవడంతో తక్కువ ట్రిప్‌లు బస్సులను నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు టిఎస్ ఆర్‌టిసి మరో రాయితీ పథకాన్ని ప్రవేశపెట్టి

వివరాలు 2లో..

# పల్లె వెలుగులో టి9 - 30 టిక్కెట్ అమలు

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 27 నుండి అమలు చేస్తుంది. పల్లె వెలుగులో టి9-30 రాయితీ టిక్కెట్‌ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అమలు చేస్తున్నారు. ఇంతకు ముందు టి9-60 టిక్కెట్ అమలు చేస్తుండగా ప్రయాణీకులకు ఆర్థిక భారం తగ్గించేందుకు తాజాగా టి9-30 టిక్కెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ టిక్కెట్‌తో ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం కలగనున్నందున ఆర్‌టిసి అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ టిక్కెట్‌కు రూ. 50 చెల్లిస్తే 30 కిలోమీటర్ల పరిధిలో రాను పోను ప్రయాణించే అవకాశాన్ని ప్రయాణీకులకు కల్పించారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఈ టిక్కెట్ చెల్లుబాటు అవుతుంది. పల్లె వెలుగు బస్ కండక్టర్ల వద్ద టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే వారు టికెట్ ఇస్తారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకులందరికీ ఈ రాయితీ పథకం వర్తిస్తుంది. నిత్యం బస్సుల్లో వచ్చి వెళ్లే వారికి ఈ టిక్కెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పక్క రాష్ట్రాలకు సైతం ఈ టిక్కెట్ వర్తిస్తుంది. ఈ టిక్కెట్‌తో ఒక్కొక్కరికి రూ. 10 నుండి 30 వరకు ఆదా అవుతుంది. టిక్కెట్ తీసుకున్న ప్రయాణీకులు తిరుగు ప్రయాణంలో రూ. 20 అదనంగా చెల్లించి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ల్లోనూ ప్రయాణించవచ్చు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ప్రయాణీకులకు టిక్కెట్ నియమ నిబంధనలపై అవగాహన కూడా కల్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్ డిపోలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో కోదాడ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నార్కెట్‌పల్లి, యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల పరిధిలో ఈ నెల 27 నుండి ఈ టిక్కెట్‌ను అమలు చేస్తున్నారు. ఇంతకు ముందు టి9-60 టిక్కెట్‌ను పల్లె వెలుగు బస్సుల్లో అమలు చేశారు. మహిళలు, సీనియర్ సిటిజన్‌లకై ప్రవేశపెట్టిన ఈ టిక్కెట్‌ను ఈ నెల 27 నుండి పురుషులకు కూడా వర్తింపజేసేలా ఆర్‌టిసి సంస్థ నిర్ణయించింది. రూ. 100 చెల్లించి 60 కిలోమీటర్ల పరిధిలో రాను పోను ప్రయాణించవచ్చు. ఈ టిక్కెట్‌కు ప్రయాణీకుల ను ండి స్పందన లభించడంతో ఆర్‌టిసి సంస్థ మరో అడుగు ముందుకేసి టి9-30 టిక్కెట్‌ను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దీంతో ప్రయాణీకులకు ఆర్థిక భారం తగ్గనుంది. గత మూడు రోజులుగా పల్లె వెలుగు బస్సుల్లో టిక్కెట్‌ను అమలు చేస్తున్నట్లు ఆర్‌టిసి అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన బస్ షెల్టర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకువస్తే పల్లె వెలుగు బస్సులో ప్రవేశపెట్టిన టి9-30 రాయితీ టిక్కెట్ టి9-60 టిక్కెట్‌లకు ప్రయాణీకుల నుండి మంచి స్పందన లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి బస్‌షెల్టర్లు వినియోగంలో లేకుండా అధ్వాన్న స్థితికి చేరాయి. కొన్ని బస్‌షెల్టర్లు ఆలనా పాలనా లేక దెబ్బతిన్నాయి. మరికొన్ని బస్ షెల్టర్లలో ప్రైవేట్ వ్యక్తులు ఉంటున్నారు. కొందరు రైతులు బస్ షెల్టర్లలో ధాన్యాన్ని సమయానుకూలంగా భద్రపర్చుకుంటున్నారు. కొన్ని బస్‌షెల్టర్లు ప్రభుత్వం నిర్మించగా మరికొన్ని బస్‌షెల్టర్లు దాతల సహకారంతో నిర్మించారు. నిరుపయోగంగా ఉండడంతో దాతలు బస్‌షెల్టర్లను నిర్మించి ప్రయోజనం లేకుండా పోతుంది. గ్రామీణ ప్రాంతాలకు సైతం పల్లె వెలుగు బస్సులను నడుపుతూ ఆర్‌టిసి ఆదాయాన్ని పెంచుకుంటూ బస్‌షెల్టర్లను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.




# అసెంబ్లీ ఎన్నికల సిబ్బంది నియామకానికి కసరత్తు

మెదటి పేజీ తరువాయి

ఎన్నికల సంఘం డిసెంబర్‌లోపు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తు చేస్తోంది. దానికి అనుగుణంగా రెండు నెలల్లో షెడ్యూల్, ఆతర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాలో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు? పోలింగ్ కేం ద్రాల వారీగా విధుల కేటాయింపు, స్థానికులు, స్థానికేతరులు, సొంత నియోజకవర్గం తదితర వివరాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప ్పటికే ఈప్రక్రియ దాదాపు సగం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈనెలాఖరులోగా దీన్ని పూర్తిచేసి జిల్లా కలెక్టర్‌కు నివేదించడానికి అధికారులు సంసిద్ధమవుతున్నారు.

### 45 అంశాలపై సమాచారం...

జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు 45 అంశాలతో కూడిన ప్రత్యేక ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని ఇప్పటికే అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ మేరకు ఉద్యోగులు వ్యక్తిగతంగా అన్ని వివరాలను నమోదుచేసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఉద్యోగి ట్రెజరీలో జీతం తీసుకునే ఐడి నంబర్ మొదలుకుని, హోదా, ఏ శాఖ, ఏ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్నారు. పోలింగ్ సమయంలో ఏ నియోజకవర్గంలో ఉంటారు. సొంత గ్రామం ఏ నియోజకవర్గం పరిధిలో వస్తుంది. ప్రస్తుత, శాశ్వత చిరునామాలు, ఈమెయిల్, బంధుత్వం, దివ్యాంగులా? వంటి వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారు. గత ఎన్నికల్లో ఏ పోలింగ్ కేంద్రంలో ఏ హోదాలో విధులు నిర్వహించారు. ఉద్యోగి ఐడి కార్డు, నేర చరిత్ర ఉందా? బ్యాంకు ఖాతా వివరాలు తదితర అంశాలు ఈ ఫార్మాట్‌లో ఉన్నాయి. వాటి ప్రకారం ఉద్యోగులు అన్ని వివరాలను పొందుపరుస్తున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏ ఎన్నికల్లోనూ ఇన్ని వివరాలు సేకరించలేదని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు.

### వేగవంతమైన ప్రక్రియ...

అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే పోలింగ్ సిబ్బంది కీలకం కావడంతో వారి వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నారు. ఇది కొనసాగుతుండగానే..ఓటరు సవరణ, ముసాయిదా జాబితా ప్రకటన గడువును పెంచి, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించింది. ఇప్పటికే ఎన్నికల సంఘం నియోజకవర్గాల వారీగా రిటర్నింగ్ అధికారులను నియమించింది. దాంతోపాటే జిల్లా ఎన్నికల అధికారులుగా కలెక్టర్లు వ్యవహరించనున్నారు. మరో పక్క ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎల క్ట్రానిక్ ఓటింగ్ విధానంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటుచేసింది. ఎన్నికల విధులను నిర్వర్తించేందుకు పిఓ, ఎపిఓ, వోపిల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేసింది.

### వివరాలు సేకరిస్తున్నాం...

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వర్త ించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మట్‌లో ఉద్యోగుల వివరాలను సేకరిస్తున్నాం. ఇప్పటివరకు 50శాతం వివరాల సేకరణ పూర్తయింది. ఫార్మట్‌లో 45అంశాలు ఉండటంతో ఉద్యోగుల వవరాలను వెల్లడించడంతో ఆలస్యం అవుతోంది. త్వరలో పూర్తిచేసి నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# పొలం దున్నిన పాత బకాయి ఇచ్చేవరకు పొలం దున్నినందుకు దాడి చేసి అత మార్చారు

**వలిగొండ ప్రభాతవార్త :** పొలం దున్నిన పాత బకాయిలు ఇచ్చే వరకు పొలం దున్ననన్నందుకు ముగ్గురు వ్యక్తులు ట్రాక్టర్ యజమానిపై దాడి చేసి హతమార్చిన సంఘటన మండలంలోని చిత్తాపురం గ్రామంలో శనివారం చిత్తాపురం గ్రామానికి చెందిన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు అదే గ్రామానికి చెందిన కొల్లు నర్సిరెడ్డి కొంతకాలంగా ఆరూరు వెంకటయ్యకు చెందిన పొలాన్ని దున్నుతున్నాడు. యాసంగి దున్నిన డబ్బులు ఇస్తేనే పొలం దున్నుతానని అనడంతో నర్సిరెడ్డిపై ఆరూరి వెంకటయ్య కొడుకులు ఉపేందర్, శ్రవణ్, వెంకటయ్య భార్య బాలమ్మ ముగ్గురు కలిసి తనిపై శుక్రవారం దాడి చేసి గాయపరచడంతో నర్సిరెడ్డి కుమారుడు శంకర్‌రెడ్డి అతనిని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని కుమారుడు శంకర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కూరెళ్ళ గ్రామానికి చెందిన ఎరుకల స్వామికి రూ.45వేలు, ఎరుకల ఐలమ్మకు రూ.60వేలు, నార్కట్‌పల్లి రూ.30వేలు, అలాగే నర్సాపురం గ్రామానికి చెందిన కావాటి మత్స్యగిరి రూ.7,500లు తుక్కపురం గ్రామానికి చెందిన కొంతం మోహన్‌రెడ్డికు రూ.50వేలులు మంజూరు అయ్యాయని, సీఎంఆర్ఎఫ్ తెలంగాణలో పార్టీలకు అతీతంగా పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవినిలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అద్యక్షుడు బీసు చంద్రగౌడ్, జిల్లా రైతు బంధు డైరెక్టర్ కోరే భిక్షపతి, కూరెళ్ళ సర్పంచ్ ఉప్పలయ్య, పంజాల వెంకన్నగౌడ్, గడ్డం దశరథ, గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, కొమ్ము నరేష్, పుట్ట నర్సిరెడ్డి, మాద సత్తయ్య, గడ్డం అశోక్, కే.సత్తయ్య, మణికుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని కేర్చిపల్లి గ్రామంలోని ఇరువురు ఇటీవల కాలంలో ఆనారోగ్యానికి గురియై ఆసుపత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహయ నిధి నుండి అచ్చిరెడ్డికి రూ.51,500 చెక్కును, శ్రీకాంత్ చారికి రూ.28వేల చెక్కును మంజూరి కాగా శనివారం స్థానిక సర్పంచ్, బీరాఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి, యూత్ అధ్యక్షులు చిన్నం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోహరం వేడుకలు

- ముగిసిన మోహరం వేడుకలు
- శివసత్తుల పూనకాలతో ఊరేగిన పీర్లు
- పీర్లకు మొక్కులు, ముడుపులు అప్పజెప్పిన భక్తులు
- తండోప తండాలుగా ఊరి జనం



**వలిగొండ ప్రభాతవార్త:** గత వారం రోజుల నుండి మొహరం వేడుకలు జరుగుతున్నాయి. శనివారం చివరిరోజుతో మోహరం వేడుకలు అంగరంగ వైభవంగా ముగిసాయి. శివసత్తుల పునకాలతో సాయంత్రం పీర్లను ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో మొహరం వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రెండు పర్లీ కొట్టాలోని పీరు లన వలిబాష, కాసిందూలా, లాంబ్‌సాబ్, రడబూషన్ అనే పీరు ఊరేగింపు నిర్వహించి, ఖిలానగర్ ప్రధాన గూడలిలో ప్రదర్శన చేయడం జరిగింది. ఈ ప్రదర్శనకు పట్టణ ప్రజలు తండోపతండాలుగా వచ్చి తిలకించి, ముడుపులు అప్పజెప్పారు. పెండ్లి కానివారు, ఆనారోగ్య బాధితులు, పిల్లలు లేనివారు, సంసారం అభివృద్ధి చేందాలని పీర్లకు మొక్కుకొని కోరడా దెబ్బలు తిన ఆనవాయితీ పాటించి పీర్లకు కనుక, బెల్లం, ఊరును సమర్పించారు. పీర్ల పండుగ సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘట నలు జరగకుండా స్థానిక ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ గట్టి బందోబస్తు నిర్వహించారు.



## సాగర్ ఎడమ కాల్వ లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

### టిడిపి నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి జగ రాములు యాదవ్

వేములపల్లి, జులై 29 ప్రభాతవార్త



నాగార్జున సాగర్ ఎడమ కాల్వ లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని దక్షిణ తెలంగాణ పట్ల ప్రభుత్వం నీటిపారుదల రంగంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి జడ రాములు యాదవ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కెసిఆర్ కోదాడ నుంచి నాగార్జునసాగర్ వరకు పాదయాత్ర చేసి సాగర్ ఎడమకాల్వపై ఉన్న లిఫ్టలను ప్రభుత్వం నిర్వహించాలన్నారు. నేడు నిర్వహణను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కాలేశ్వరం పేరుతో వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసి తెలంగాణ ఖజానాను అస్తవ్యస్తం చేశారని ప్రాంతీయత ఉప ప్రాంతీయత విధానం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ఆంధ్రప్రాంత కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్న కెసిఆర్ ప్రభుత్వం ఇకనైనా మేలుకొని సాగర్ ఎడమ కాల్వ లిఫ్టుపై ఉన్న 49లిఫ్టలను ప్రభుత్వమే నిర్వహించాలని రాములు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గండి పడిన బునాదిగాని కాల్వను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు

బీబీనగర్, జూలై 29 ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల లక్ష్మీదేవిగూడెం గ్రామం దగ్గర బునాదిగాని కాల్వకు పడిన గండిని శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ నాయకుడు పంజాల రామాంజనేయులుగౌడ్ సందర్శించారు. కాలువ ద్వారా పై నుంచి వచ్చే వరద నీటి వల్ల గ్రామంలోని దిగువ ఉన్న పొలాలు అన్ని నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. గ్రామంలో నీరు ఇండ్లల్లోకి ప్రవహించడం వల్ల ఇంట్లో వస్తువులు అన్ని చెడిపోయాయాన్నారు. అదే విధంగా ఇండ్లల్లోకి విషపు పరుగులు చేరి ప్రజలకు పెను ముప్పు వాటిల్లనుందన్నారు. కాలువకు పడిన గండి మూలంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా కాలువకు పడిన గండిపి పూడ్చివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలక్రిష్ణగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, గండు బస్వయ్య, గోదా శ్రీనివాస్‌గౌడ్, పంజాల వెంకటేశంగౌడ్, పంజాల పెంటయ్యగౌడ్, టంటం రఘు, పల్లా భాస్కర్‌రెడ్డి, బండారి వెంకటేశం, రాళ్లబండి మహేష్, ఆరుమూళ్ల రాజు తదితరులున్నారు.

## ఘనంగా మోహరం వేడుకలు

బీబీనగర్, జూలై 29 ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా శనివారం మోహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను ఊరేగింపుగా నిర్వహించి వేడుకలను కుల, మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు.

## సంస్థాన్‌లో ఘనంగా మోహరం వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 29 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప్తంగా శనివారం మోహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పీర్లను తయారు చేసి ఊరేగింపుగా నిర్వహించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## మున్సిపాల్ కౌన్సిల్ సభ్యుల సమస్యలను పరిష్కరించాలి: మున్సిపాల్ కౌన్సిలర్ల జిల్లా చైర్మన్

హాలియా, ప్రభాతవార్త. జూలై 29:



ఈనెల 31వ తేదీన జరగబోయే కెబినెట్ సమావేశంలో మున్సిపాల్ కౌన్సిల్ సభ్యుల తొమ్మిది అంశాలపై చర్చించి సమస్యలను పరిష్క రించాలని నల్లగొండ జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్స్ ఫోరం చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఅర్‌కు, మున్సిపాల్ శాఖ మంత్రి కెటీఅర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో ప్రతి వార్డుకు అభివృద్ధి కోసం ఏడాదికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయా లని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిలిచిపోయిన నిధులు ప్రతి సంవత్సరం కంటిన్యూగా విడుదల చేయాలని, మహిళా కౌన్సిలర్ సభ్యులు వార్డులలో పర్యటించడానికి స్కూటీ వాహనం మంజూరు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్ కార్పోరేటట్ మేయర్, చైర్మన్‌లకు లక్ష గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అదే విధంగా మున్సిపాల్ కార్పోరేటర్లకు, కౌన్సిలర్లకు 25వేల వేతనం ఇవ్వాలని, తదితర సమస్యలను కెబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా పీర్ల పండుగ

హాలియా, ప్రభాతవార్త. జూలై 29:



హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో మొహారం సందర్భంగా పీర్ల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిప్పుల కొలిమి చుటూ కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లీం సోదరులు అలావ్ వేడుకలను పురస్కరించుకొని పూనకము వచ్చిన వారు సవారిలను ఎత్తుకొని నిప్పుల కొలిమి నుండి వెళ్లారు. కార్యక్రమంలో ముస్లీం మైనా ర్టీ జిల్లా నాయకులు అంజాద్‌ఖాన్, అన్వర్‌ఖాన్, యూసుఫ్‌ఖాన్, ఫెరోజ్ ఖాన్, లతీఫ్ఘగన్, అఫ్రోజ్‌ఖాన్, హిందూ సోదరులు జల్ల పుల్లయ్య, ఈగల కొండలు, పేరూరు గోవిందు, జాల సైదులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో సనీ పక్కీలో భారీ చోరీ

చౌటుప్పల్, జూలై 29 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో సనీ పక్కీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణంలోని న్యూ విశ్వకర్మ కాలనీలో నివాసం ఉంటున్న పెరికేటి నగేష్ ఇంట్లోకి ఇంట్లో అందరు ఉన్న సమయంలోనే అర్ధరారతి గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 10 తులాల బంగారం, కొంత నగదును అపహరించుకెళ్లారు. అదే విధంగా అదే కాలనీలో నివాసం ఉన్న కట్టా సుబ్రమాన్యం ఇంట్లోకి చొరబడి సుమారు రూ.40 వేల విలువచేసే కొంత బంగారం, డబ్బును అపహరించుకెళ్లారు. ఈ మేరకు చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య, సిఐ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి అక్కడికి సందర్శించి వివరాలనే సేకరించారు. ఇందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాపుత జరుపుతున్నారు.

## ప్రమాదవశాత్తు కార్మికుని మృతి

నార్కట్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో ఉన్న యునైటెడ్ సిమ్‌లెస్ ఎ యునిట్ ఆఫ్ మహారాష్ట్ర సీమ్‌లెస్ లిమిటెడ్ జిందాల్ గ్రూప్ నందు హెల్పర్‌గా పని చేస్తున్న బీహార్ రాష్ట్రం సమస్తపూర్ జిల్లా పఠోర మండలానికి చెందిన సత్యేంద్రరాయ్ (39) శుక్రవారం రాత్రి పని చేస్తున్న సమయంలో ఇనుప పైపులు గుచ్చుకుని చనిపోయినట్లు స్థానిక ఎస్సై డి.సైదాబాబు ఒక ప్రకటనలో తెలిపారు, మృతుని బావమరిది చందన్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పూలే సేవా పురస్కారంతో సన్మానం

నార్కట్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త




సమాజానికి మేలు చేకూరేలా చేసే సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వారు అందజేసే పూలే జాతీయ సేవా పురస్కా రాన్ని నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రాధారపు భిక్షపతికి అందించి సన్మానించారు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.జి.లింగంగౌడ్,మరియు సంస్థ సభ్యులు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి ఆరోగ్యాన్ని చేకూరుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిటి పెన్నిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాయలంలో వివిధ గ్రామాలకు చెందినవ ఆరికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. మొత్తం 11 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కులను ఆయన అందజేశారు.నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎమ.బాలకృష్ణ కు రూ.2.5లక్షలు, మాధవ యడవెల్లి గ్రామానికి చెందిన జె.ఐలయ్యకు రూ.2.5 లక్షల తో పాటు కట్టంగూరు, చిట్యాల మండలాలకు చెందిన వారికి కూడా చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థాణిక సర్పంచ్ మేడి శంకర్ పుష్పలత, నాయకులు శంకర్, సాయి, సతీష్,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు తక్షణమే చేయాలి - భీంపాక సైదులు

నార్కట్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని పోతినేని పల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం 2016లో మోత్కూర్ పిడబ్ల్యుడి రోడ్ నుండి గ్రామంలోని 1.6 కిలోమీటర్ల బిటి రోడ్డును వేశారు, కానీ భారీ వర్షాలు, నాణ్యతాలోపాల కారణంగా ఇప్పుడు ఆ రోడ్డు గుంతలమయంగా మారి గ్రామస్థులు ఇబ్బందులు ఓదుర్కొంటు న్నారని అధికారులు తక్షణమే ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు కోరారు.మోత్కూరు నుండి ఎ.పి.లింగోటం గుండా విజయవాడ జాతీయ రహదారి చేరుకోవడానికి ఇది దగ్గరి మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తాయి కాబట్టి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.




# మణిపూర్ దమన కాండకు కేంద్ర ప్రభుత్వమే భాద్యత వహించాలి

**కోదాడ రూరల్, జూలై 29 ప్రభాతవార్త**

గత మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న దాడులు, హింస, దమన కాండకు రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం, కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే భాద్యత వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపిలు అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని శనివారం కెపివిఎస్ ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మూడు నెలలుగా మైతే, కుకీల మధ్య జరుగుతున్న అల్లర్లను నిరోధించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఆదివాసీ, గిరిజనులు మైదాన ప్రాంత ప్రజల మధ్య జరిగిన చిన్నపాటి ఘర్షణలను మతాల మధ్య ఘర్షణలుగా సృష్టించి మణిపూర్‌ను అతలాకుతలం చేసిందన్నారు. మణిపూర్ కొండ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను, అడవులను కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేయడం కోసమే ఈ అల్లర్లను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కేంద్రం నుండి సైన్యాన్ని పంపి అల్లర్లను అదుపు చేయాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మూలంగానే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. నాగరిక సమాజంలో మహిళలను వివస్త్రలను చేసి



ఊరేగించడం దుర్మార్గమన్నారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. వెంటనే మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అల్లర్లకు భాద్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. మణిపూర్‌లో ప్రజలకు రక్షణ కల్పించి శాంతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, ముత్యాలు, రాధాకృష్ణ, జంగపల్లి సాయికుమార్, దాసరి శ్రీనివాస్, సంపత్, వెంకన్న, రెహమాన్, జిల్లేపల్లి సాగర్, నారదాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్‌టిసికి 1.2 శాతం నిధులు కేటాయించాలి

**కోదాడ రూరల్, జూలై 29 ప్రభాతవార్త**




స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం ఎఐటియుసి, సిపిఐల ఆధ్వర్యంలో ఆర్‌టిసి పరిరక్షణ కొరకు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం ఆర్‌టిసికి 1.2 శాతం నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సా ్వతంత్ర్యం పూర్వమే ఆర్‌టిసి రవాణా రంగం ఉండేదని, సా ్వతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చి నేటికీ సజీవంగా ఉన్నటువంటి ఏకైక సంస్థ ఆర్‌టిసి అని, దానిని నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడన్నారు. 2017 నుండి 2021 వరకు వేతన సవరణ జరపకుండా వారికి రావాల్సినటువంటి సీపీఎఫ్ బకాయిలను చెల్లించి కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని, పనిగంటల భారం మోపి కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, అన్ని రూట్లలో పల్లె వెలుగు బస్సులను నడిపి ప్రజలను, కార్మికులను ఆదుకోవాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు వంగవీటి రామారావు, ఒరుగంటి ప్రభాకర్, ముత్యాలు, పిల్లుట్ల శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మొహర్రం వేడుకలు

**నడిగూడెం, జూలై 29 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం మొహర్రం పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీర్ల కొట్టం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల మతాలకతీతంగా వేడుకలు ఆనందోత్సాహాలతో చేపట్టారు. ఆనవాయితీ ప్రకారం రాజా వారి కోటను దారి ఇమామ్ కలియ తిరిగి ప్రార్ధనలు చేపట్టారు. అనంతరం గ్రామ వీధుల గుండా పీర్లను ఊరేగించారు. నాలుగైదు రోజులుగా మొహ ర్రం వేడుకలు జరుగు తున్నాయి. దానగుణం, అణకువ, సహనశీలతలను తెలియజేస్తూ వేడు కలు జరిగాయి. ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగానికి గుర్తుగా మొహర్రం పండుగను జరుపుకున్నారు. మంచితనానికి, త్యాగానికి ఈ పండుగ ప్రతీక. సిరిపురం, వల్లాపురం, కాగిత రామచంద్రా



పురం, చెన్నకేశవాపురం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. పీర్ల ఊరేగింపు సందర్బంగా బెల్లం, కొబ్బరి కుడకలు, కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీలు ఖలీల్ అహ్మద్, జలీల్ అహ్మద్, గులాం, రఫీ, జాన్‌షరీఫ్, ఆసిఫ్, నజీర్, మోసిన్, జలాల్, నరేష్, అనిల్, మహేష్, లింగయ్య, వీరబాబు, ప్రవీణ్, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ఉద్యమిస్తా

**మునగాల, జూలై 29 ప్రభాతవార్త**



మండలంలోని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ఉద్యమిస్తానని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. విజయరాఘవపురం గ్రామంలో బేడ బుడిగ జంగాలు గత 40 సంవత్సరాలుగా జీవనం ఉంటు న్నా రాష్ట్ర ప్రభుత్వం వారిని ఏ రకంగానూ ఆదుకోవడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. శనివారం 11వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని విజయరాఘవపురం, కలకోవ, మాధవరం, నేలమర్రి, వెంకట్రాంపురం, తాడ్వాయి గ్రామాల్లో పర్యటించిన సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, తోట కమలాకర్, వెంకటేష్‌బాబు, నవీన్, కతిమాల వెంకన్న, మాలావత్ బాలు, బండి గోపి, జగ్యా, బాణావత్, రాజా, సాయి, సంతోష్, గోపి, చిన్న బుజ్జి, స్రవంతి, బాలి లక్ష్మి, సునీత, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడిన పారిశుద్య కార్మికులు

**నడిగూడెం, జూలై 29 ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కరించాలని పారిశుద్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరింది. శనివారం పారిశుద్య కార్మికులు బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలను బతుకమ్మగా పేర్చి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వారి న్యాయమైన కోరికలను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ మండల శాఖ అధ్యక్షుడు చిమట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**అనంతగిరి, జూలై 29 ప్రభాతవార్త**



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 24 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ పార్లమెంట్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికులను రెగు ్యలర్ చేయడంతో పాటు మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రూ. 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల సతీష్, మండల దళిత మోర్చా నాయకులు కలకొండ ప్రకాష్, మండల జిపి వర్కర్స్ అధ్యక్షుడు ఇరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తమలపాకుల విజయ్, కార్యదర్శి మట్టిపల్లి వీరబాబు, కార్మికులు ఉపేందర్, దాసరి నాగయ్య, మంగమ్మ, రోశమ్మ, వెంకటమ్మ, శ్రీను, నర్సయ్య, ప్రసాద్, లింగయ్య, ఉష, రాంబాబు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మిక జెఎసిని ప్రభుత్వం చర్చలకు పిలవాలి

**కోదాడ టౌన్, జూలై 29 ప్రభాతవార్త**



గత 24 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల జెఎసితో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కారి ్మకులకు సంఘీభావంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఎంపిడివో కార్యాలయం వద్ద జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని 24 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తుందన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాలైన గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. అధికారం మీద ఉన్న శ్రద్ద రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి లేదన్నారు. కార్మిక జెఎసితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని లేని యెడల ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమపంగు రాధాకృష్ణ, మిట్టగణుపుల ముత్యాలు, ముత్తయ్య, కార్మికులు సైదా, ఉష, సైదమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి బలవన్మరణం

చిట్యాల రూరల్, జూలై 29 (ప్రభాతవార్త)



మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సామ యాదయ్య గత కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుండే వారు. కాగా మూడు నెలల క్రితమే గ్రామానికి వచ్చి ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటూ మానసిక స్థితి సరిగా లేక ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం సాయంత్రం భార్య బయటకు వెళ్లిన సమయంలో సామ యాదయ్య(62) ఇంట్లో లుంగీతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు పదిహేనేళ్ల క్రితం ఈత నేర్చుకోవడానికి వెళ్లి నీటిలో మునిగి చనిపోయాడు. కుమార్తె రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితున్ని ఆసుపత్రిలో చేర్చిన జడ్పీటిసి బలరామ్

కట్టంగూర్,జూలై 29 (ప్రభాతవార్త)



జాతీయరహదారిపై ఓ ప్రయాణికుడు అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురికావడంతో అటువైపు వెళ్తున్న కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ అది చూసి తన కారును బాధితున్ని ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన హైదరాబాద్-విజయవాడ రహదారిపై మండలకేంద్రంలోని బ్రిడ్జిపైన సూర్యాపేటకు చెందిన వ్యక్తి అదుపుతప్పి రోడ్డుపైన పడివున్నారు. మండలకేంద్రానికి తన వాహనంలో వస్తున్న జడ్పీటిసి తరాల బలరామ్ అది చూసి వెంటనే తన డ్రైవర్‌తో కారును ఆపి దిగి తక్షణమే బాధితున్ని లేపి పరిస్థితిని కనుగొని స్థానిక ఆసుపత్రికి తరలించాడు. అనంతరం అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ చొరవను పలువురు అభినందించారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

మునగాల, జూలై 29 (ప్రభాతవార్త)

మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలో శనివారం మొహర్రం పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీర్ల కొట్టం వద్ద వేడు కలను ఘనంగా నిర్వహించారు. కుల మతాలకతీతంగా వేడుకలు ఆనందోత్సాహాలతో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల గుండా పీర్లను ఊరేగించారు. ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగానికి గుర్తుగా మొహర్రం పండుగను జరుపుకున్నారు. పీర్ల ఊరేగింపు సందర్భంగా బెల్లం, కొబ్బరి కుడకలు, కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కోదాడ రూరల్, జూలై 29 (ప్రభాతవార్త)



సమాజంలోని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిఎస్పీ ప్రకాష్‌యాదవ్ అన్నారు. శనివారం పట్టణానికి చెందిన వాసవి యూత్ క్లబ్ సభ్యులు డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాటాడుతూ యువత వ్యసనాలకు దరంగా ఉంటూ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. సమాజంలోని రుగ్మతలను, మూడనమ్మకాలను పారదోలేందుకు కృషి చేయాలన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ఈ సందర ్భంగా డిఎస్పీని యూత్ సభ్యులు బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి అనంత చక్రవర్తి, ఒరుగంటి నిఖిల్, డాక్టర్ వంగవీటి భరతచంద్ర, సాయిసంపత్, మేఘనాథ్, గుడిగుండ్ల నాగఅఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీనారాయణ మహాయజ్ఞం

కట్టంగూర్, జూలై 29 (ప్రభాతవార్త)

లోకకళ్యాణం కోసం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామివారి ఆలయంలో పద్మిని ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి తృతీయ మహాయజ్ఞ కార్యక్రమం భక్తుల నామస్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా తొలుత ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవార్లకు భక్తులు పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి మహాయజ్ఞ కార్యక్రమాన్ని ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ శశిరేఖ దంపతులు, వేద పండితుడు రుద్రాభట్ల యుగంధర్ శర్మల ఆధ్వర్యంలో యాగ క్రతువును నిర్వహించారు. సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాసా శర్మ మాట్లాడుతూ లోకమంతా సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రస్తుతం అధిక వర్షాలతో జలవిలయాలు సంభవిస్తున్నాయని, ప్రకృతి శాంతించి లోక సమస్తం సుఖశాంతులతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తూ స్వామివారి యజ్ఞాన్ని నిర్వహించినట్లు తెలిపారు. లక్ష్మీనారాయణ స్వామివారి యజ్ఞం ఎంతో పుణ్యఫలితాన్ని అందిస్తుందని, అందువల్ల ప్రతి ఏకాదశి రోజున ఆలయంలో నిర్వహించే యజ్ఞ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



ఈపూజాకార్యక్రమాల్లో రెడ్డిపల్లి సైదులు సైదమ్మ దంపతులు, భక్తులు మిట్టపల్లి సంపతమ్మ,గుడిపాటి పద్మ, కాపుగంటి రాజ్యం, కొత్త శోభ,మిట్టపల్లి స్వాతి, శ్రీరామ సంధ్య, మీలా పావని, సంతోషి, పోగుల పూలమ్మ, కోమటి సుశీల, రాపోలు లక్ష్మి, మూడుదుడ్ల ఆండాలు, గుండు రూప, లింగంపల్లి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

కట్టంగూర్, జూలై 29 (ప్రభాతవార్త)



రాష్ట్రవ్యాప్తంగా గత ఇరువైనాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకు రాలు కాసర్ల స్వప్నారెడ్డి, మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు కత్తుల రామలింగయ్య, పొన్న అంజయ్యలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ఎదుట జరుగుతున్న దీక్షలో వారు పాల్గొని మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. క్యాడర్ల వారీగా 16వేల నుండి 27వేల వరకు వేత నాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తోపాటు, ఎవరైనా గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే 10లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మికులను సహాయ గ్రామపంచాయతీ కార్య దర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్ గా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తాటి కొండయ్య, కానుగు వెంకన్న, కాపుగంటి శ్రీనివాస్, బట్టు ముత్తయ్య, ఏకుల యాదమ్మ, పల్లె జానయ్య, భాగ్యరేఖ, గుడుగుంట్ల వెంకటయ్యగౌడ్, మేడి వెంకన్న, రత్నం, నర్సింగ్ శ్రీనుగౌడ్, రాంబాబు, ఏకుల యాదమ్మ, మేడి మైసయ్య, మేడి లక్ష్మమ్మ,గిరి, పున్నంరాజు వెంకన్న, తాటిపాముల లక్ష్మి, బర్రె పూలమ్మ, పాలడుగు బాలకృష్ణ, మేడి శంకర్, మచ్చ ఎల్లమ్మ, మేడి అంజమ్మ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

డిండి, జూలై 29 (ప్రభాతవార్త)

మండలకేంద్రానికి చెందిన గుమ్మకొండ కృష్ణయ్య అనే వ్యక్తి మృతిచెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,పొట్టబత్తిని వెంకటేష్,నూనె జనార్ధన్, కొత్ర మధు, కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్,



మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పొలం శ్రీను, బుషిపాక గోవర్ధన్,మల్లేశ్, నూకం అంజనేయులు,అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా పాల్గొన్నారు.

## రమావత్ సేవానాయక్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు

కొండమల్లేపల్లి, జూలై 29 (ప్రభాతవార్త)



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆదేశాలమేరకు వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మన కార్యాలయం-మనందరి కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్, గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవా నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, ఎంపిటిసి రమావత్ జగన్‌నాయక్, ఉపసర్పంచులు సురేష్ యేకుల, మోత్యానాయక్, ముడావత్ మంగ్యానాయక్; అందుగుల ముత్యాలు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎండి ఖదీర్, నాగేంద్ర, మిద్దె శ్రీను, తుకారాం, విఠల్, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

కొండమల్లేపల్లి, జూలై 29 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ వంది రుద్రమ్మ శ్రీను అన్నారు. శనివారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలో హరితహారం మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాటాడుతూ గ్రామంలో ప్రతి ఇంటిలో ఆరుమొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. నాటిన మొక్కలకు ప్రతిరోజు నీటిని అందించాలని, చెట్ల పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చెట్లు పెంచడం వల్ల ఆక్సిజన్ ఉత్పత్తి ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,దీంతో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వర్షాలు కురవడంతో కరువు సమస్యలుండవని వాటివల్ల జరిగే ప్రయోజనాలను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటయ్య, ఆశా వర్కర్, పంచాయితీ కార్మికులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిప్పలమ్మగూడెం బ్రిడ్జి పనులు ముమ్మరం చేయాలి



### జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి

**తిప్పర్తి, జులై 29, ప్రభాతవార్త:** తిప్పలమ్మగూడెం గ్రామం వద్ద నిర్మించే బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరం చేసి పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని తిప్పలమ్మగూడెం గ్రామం మీదుగా కన్నేకల్ బిటి రోడ్డు మధ్యలో నిర్మించే బ్రిడ్జి నిర్మాణం పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో తిప్పలమ్మ గూడెం గ్రామ ప్రజలు రైతులు వర్షాకాలంలో బ్రిడ్జి లేకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని బ్రిడ్జి నిర్మాణంతో సమస్య పరిష్కారం అవు తుందన్నారు. త్వరలో తిప్పలమ్మగూడెం నుంచి కనగల్ బిటి రోడ్డు వరకు బిటి రోడ్డు మరియు సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభ మవుతాయని అన్నారు. మండంలోని అన్ని గ్రామ పంచాయతీలో సిసి డ్రైన్లు 90శాతం పూర్తయ్యాయని మిగిలినవి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టేల రమేష్, మర్రిగూడెం సర్పంచ్ జాకటి మోష, శ్రీనివాస్, నాగరాజు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిల్యానాయక్

*దేవరకొండ,29జులై,ప్రభాతవార్త:*



మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన ఉడుత మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు ,దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ శనివారం మల్లయ్య దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజి సర్పంచ్ వెంకటయ్య, మాజి ఎంపిటిసి సైదులు, ఉమయ్య, వెంకటేష్, శివ, రమేష్, శంకర్, కొండల్, నాగార్జున, జైపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులు విడుదల చేయాలి

### వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన

*వేములపల్లి, జులై 29 ప్రభాతవార్త*



వానాకాలం పంటలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న రైతుబంధు పథకం నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని వైస్‌ఎంపిపి పాదూరు గోవర్ధన డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పంటలకు సంబంధించి రైతు బంధు విధులను పూర్తిస్థాయిలో విడుదల చేయకోవడం వల్ల నాట్లు వేసుకునే రైతులు పెట్టుబడుల కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పంటల పెట్టుబడి కోసం ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. పెట్టుబడులు లేక వెనక్కి నాట్లు వేయడం వలన పంట దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. పెట్టుబడి కోసం బయిట అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈసమయంలో ప్రభుత్వం రైతు బంధు పట్ల నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న రైతు బంధు నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పతాని శ్రీను, నాయకులు వడ్డెగాని సైదులు, సంపత్, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్య సంక్షోభంలో ఉంది

- ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించాలి
- చావా రవి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*నల్లగొండటౌన్ జూలై 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించినసమావేశంలో చావా రవి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేకపోవడం, ప్రధానోపాధ్యాయులు, సబ్జక్ట్ టీచర్ల కొరత వలన ప్రభుత్వ విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభానికి దారి తీసిందన్నారు. కోర్టు కేసు కారణంగా ఆరునెలలుగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఆగిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రానున్న ఎన్నికల కోడ్‌దృష్టిలో ఉంచుకొని కనీసం పదోన్నతులనైనా వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మొదటి పిఆర్‌సిలో 22 నెలల మానిటరీ బెనిఫిట్‌ను నష్టపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ, కనీసం 1.7.23 నుంచైనా రెండవ పీఆర్‌సి అమలు చేస్తూ ఐ.ఆర్ అమలు చేయాలని, తక్షణమే పీఆర్‌సి కమిటి ఎత్తివేసి వీలైనంత త్వరగా కమిటినివేదిక తెప్పించి అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయా యాజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలై నటువంటి కెజిబివి, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బేసిక్ పే డిమాండ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, రాష్ట్రంలో సిపిఎస్‌ను పూర్తిగా రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలోటిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీలు ఢీ తృటిలో తప్పిన ప్రమాదం

*నాగార్జునసాగర్,జులై 29, ప్రభాతవార్త:*



అతివేగంతో వెళ్తున్న రెండు లారీలు వెనుక నుంచి ఒకదానికొకటి ఢీకొన్న సంఘటన నందికొండ మున్సిపాలిటి పరిధిలోని దయ్యాల గండి మూల మలుపు వద్ద శుక్రవారం తెల్లవారుజామున చెన్నై హైద్రాబాద్ జాతీయ రహదారి 565పై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ప్రత్యేక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున గ్రానైట్ లోడుతో ఆంధ్రా నుంచి ఒకదాని వెనకాల ఒకటి హైద్రాబాద్ వైపు వెళ్తున్న రెండు లారీలు దయ్యాల గండి మూలమలుపు వద్ద ముందుగా వెళుతున్న లారీని వెనక లారీ ఓవర్‌టెక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా మాచర్లవైపు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హఠాత్తుగా రావటంతో కంగారులో ఎదురుగా ఉన్న లారీని బలంగా ఢీకొనడంతో లారీ కుండి పక్క బాగం పూర్తిగా దెబ్బతిని రెండు లారీలు ఒకదానికొకటి ఇరుక్కుపోయి రోడ్డుకు అడ్డంగా ఆగిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై గంటల తరబడి వాహనాలు కిలోమీటర్ల మేర భారీగా నిలిచిపోవడంతో ట్రాపిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు సంఘటన స్థలానికిచేరుకొని వాహనాల రాకపోకలను పునరుద్దరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## పీర్ల పండుగ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్


*గుర్రంపోడ్, జులై 29, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో శనివారం పీర్ల పండుగ ఉత్సవంలో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పండుగ హిందూ ముస్లీంలు అన్నదమ్ముల వలె కలిసి మెలసి చేసుకోవడం ఎంతో సంతోషకరం అలాగని ఇక్కడ మసీదుకు కావలసిన ఏమైనా సహాయం చేయడానికి సిద్ద మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల నల్లగొండ జిల్లా ఫోరం అధ్య క్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, పోలేని ముత్యాలు, మంచికంటి ప్రసాద్, గిరి, శ్రీకాంత్, బుడిగ సురేష్, గట్టుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొట్ట నరేష్, వడ్డ యాదగిరి, వెంకటాపురం, వినయ్, గిరి, వెంకటేష్, మేళ్ళ వంశీ, గోగు రమేష్, గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం రవిని పరామర్శించిన ఎమ్మెల్యే భగత్‌కుమార్

*నిడమనూరు, జూలై 29 ప్రభాతవార్త*



నిడమనూరు మండల కేంద్రానికి చెందిన ఎంపిపి బొల్లం జయమ్మ సలహాదారుడు బొల్లం రవి కిడ్నీ స్టోన్‌తో ఇబ్బంది పడి ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శనివారం వారి నివాసానికి వెళ్లి రవిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, బొల్లం సైదులు, ధర్మపురం సర్పంచ్ యాదగిరిరెడ్డి, పగిళ్ల సైదులు, లకమాల మధు బాబు, ఆడిమల్ల భాస్కర్, కోమటి వెంకన్న, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులకు భోజన సదుపాయం

*వేములపల్లి, జులై 29 ప్రభాతవార్త*

వేములపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు గత 24రోజులుగా సమ్మెచేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు మండల కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం భోజనం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత 24రోజులుగా సమ్మె చేస్తున్నటు వంటి పంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తూ వివక్ష చూపిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో దైదగిరి, మాతంగి చంటి, ఎండి నవీద్, షేక్ మహ్మద్, సోహెల్, ముజామిల్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయితీ కార్మికుల శిరోముండనం

**చిట్యాల, జూలై 29 ప్రభాతవార్త**



గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ కార్మికులు గుండు గీయించుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకులలో తెలంగాణ ఉద్యోగ కార్మికులు నష్టపోతున్నారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన రాష్ట్రంలో వారందరినీ పర్మినెంట్ చేస్తామని, కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తామని రాష్ట్రం ఏర్పడేదాకా కార్మికులను ఉద్యమంలో పాల్గొనాలని, కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకుని రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉద్యోగ కార్మికులను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయితీ కారి మ్రికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ లింగయ్య, మహంకాళి బాలమ్మ, మల్లమ్మ, స్వామి, రాములు, సులోచన, నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల పండుగ

**చిట్యాల, జూలై 29 ప్రభాతవార్త**

మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మ జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పీర్ల పండుగ గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి వంశం పూర్వీకుల నుండి రడ హుస్సేన్ సవార్‌ను వారి వంశ సోదరులు గోధుమగడ్డ మల్లారెడ్డి ఎత్తుకున్నారు. ప్రజలు కుడక, బెల్లంతో వారి మొకు ్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గోధుమగడ్డ మల్లారెడ్డి, ఎండి అన్వర్, ఎస్‌కె ముక్రం, ఎస్‌కె బషీర్, ఎస్‌కె అక్రమం, గుంటోజు సంతోష్ చారి, సత్యనారాయణ, జి. రాజు, ఎ. సందీప్, నాగరాజు, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

**చిట్యాల రూరల్, జూలై 29 ప్రభాతవార్త**



చిట్యాల మండలం నేరడ గ్రామ పరిధిలోని గాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు తీగల కృష్ణారావుకు చెందిన పాడి గేదె విద్యుద్ఘాతంతో శనివారం మృతి చెందింది. రైతు కృష్ణారావు తన ఇంటి సమీపంలో గేదెలను మేపు తుండగా ప్రమాదవశాత్తు అక్కడున్న నియంత్రిక వద్దకు వెళ్లి తీగలకు తగిలి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 80 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. నియం త్రిక వద్ద తీగలు వేలాడుతున్నాయని గత కొన్ని రోజులుగా అధికారు లకు చెప్పినా కూడా పట్టించుకోలేదని, నియంత్రికకు రక్షణ వలయం లేకపోవడం తోనే గేదె మృతి చెందినట్లు రైతు వాపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని భాదిత రైతు కోరారు.

## వరిగడ్డి నోట్లో పెట్టుకొని నిరసన వ్యక్తం

**కేతేపల్లి,జులై 29, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలంలో 24వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులందరూ ఇప్పుడు వచ్చే రూ. 8500 వేతనం తోటి జీవనం సాగించలేము. పెరిగిన ధరలకు ఈ వేతనం ఏమిటికి సరిపోదు మేము గడ్డి తిని బతకాల్సిందే అని వరిగడ్డి నోట్లో పెట్టుకొని నిరసనవ్యక్తం చేసినారు. వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద భీమా కల్పించాలని ఉద్యగ భద్రత కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**చిట్యాల రూరల్, జూలై 29 ప్రభాతవార్త**



పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చూసి వివిధ పార్టీలకు చెందిన యువకులు స్వచ్ఛంధంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు సిరపంగి నర్సింహ్మా, నందిపాటి అరుణ్, మేడి శివప్రసాద్, సిరపంగి మధు, సిరపంగి నరేష్‌లతో పాటు పలువురు నార్కెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కెసిఆర్ రైతుబంధు, రైతుభీమా, దళిత బంధు, కెసిఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, బీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడి శ్రీను, గ్రామశాఖ అధ్య క్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి, మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై సేద్యం చేస్తున్న దళితులకు పట్టా ఇవ్వని కేసిఆర్ ప్రభుత్వం

**నకిరేకల్, జూలై 29 ప్రభాతవార్త :**



తొమ్మిదేళ్ళ కేసిఆర్ పాలనలో ప్రభుత్వ భూములపై సేద్యం చేస్తున్న దళితులకు ఏ ఒక్కచోట ప్రభుత్వ పట్టా ఇవ్వలేదని పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. నకిరేకల్‌లోని శకుంతల ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు ప్రతి నియోజకవర్గంలో 2500 దళిత కుటుంబాలకు రూ.10లక్షలు సహకారం చేస్తానని చెప్పిన ప్రభుత్వం నకిరేకల్ నియోజకవర్గంలో కేవలం 120 కుటుంబా లకు మాత్రమే ఇచ్చారన్నారు. గృహలక్ష్మి పథకాన్ని ఇంటి స్థలం ఉన్న అందరికి వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పని పద్మారావు, చిట్టిమల్ల శ్రవణ్, చింతపల్లి నాగయ్య, పెరుమాళ్ళ నగేష్, తూముల రాజేష్, జిల్లా సంపత్, బిక్షం, యాదయ్య, రామలింగయ్య,ఆంజనేయులు, ప్రభాకర్ సైదులు, అశోక్, యాదయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

**కేతేపల్లి, జులై 29, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల ఇప్పలగూడెం గ్రామం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొట్టేటి సైదులు యాదవ్ బావ వట్టె వీరయ్య యాదవ్ మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైదరవీందర్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహణసంస్కారాలకు నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. వీరితో పాటు కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బలి నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, కాంగ్రెస్ నాయకులు గొట్టెటి వెంకన్న యాదవ్, వెంటెపాక నాగయ్య, యండి. యూసుఫ్, మేకల బిక్షం, రాంబాబు, రాగం నాగయ్య, మట్టిపల్లి పెద్దరాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : దైద రవీందర్

**నకిరేకల్, జూలై 29 ప్రభాతవార్త :**



రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో శనివారం గ్రామశాఖ అధ్యక్ష, ఉపా ధ్యాక్షులు, వార్డు సభ్యులు ఆంజనేయులు, సిరికొండ రాజేష్, చెనగాని సుధాకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళ నంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలగాని మల్లయ్య, బిక్షం, వీరమ్మ, కాడంగి జాన్‌రాజు, పూలగాని వీరయ్య, లింగయ్య, బిక్షం, రాజు, జానయ్య, వెంకటేషం, రాములు, కొండయ్య, అంజయ్య, సైదులు, లింగస్వామి, సుధాకర్, రాంబాబు తదితరులు ఉన్నారు.

## 4వ రోజు పల్లెపల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ కార్యక్రమం

**నకిరేకల్, జూలై 29 ప్రభాతవార్త :**



ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లెపల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ కార్యక్రమం శనివారం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నకిరేకల్‌లోని మూసీరోడ్డులో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్‌లు పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలెందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జ్యోతిసబ్, పట్టణ అధ్యక్షుడు ముద్దం విజయ్, నాయకులు పుగిల్ల శంకర్, కొత్తపల్లి ఎల్లయ్య, సమ్మెట నాగరాజు తదితరులు ఉన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, జూలై 29 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన రాపోలు రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని భార్య కవితతో పాటు నార్కెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆమెను శుక్రవారం పరామర్శించారు. పూర్వ విద్యార్థులు కలిసి సేకరించిన రూ. 18 వేలు నగదును ఆమెకు ఆర్థిక సాయంగా అందజశ్త్రారు. అనంతరం తన భర్త ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ప్రతి పనికి శాశ్వత పరిష్కారం చేస్తున్న సిఎం కెసిఆర్ : ఎమ్మెల్యే

**తిరుమలగిరి 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ ఎప్పుడైన శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించి అమలు చేస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో విఆర్‌ఏల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్‌ఏలకు పే స్కేల్ చేసి వారి కుటుంబాల్లో వెలుగు నింపారని అన్నారు. తాత్కాలిక హామీలు ఇచ్చి వదిలివేయకుండా ఏ పని చేసిన శాశ్వతంగా ఉండే విధంగా ఆలోచించి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు భీమా వంటి శాశ్వత పరిష్కారాలు చేస్తున్నారని అన్నారు. కొన్ని పార్టీలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా దాట వేస్తారని చెప్పారు. విఆర్‌ఏలకు పే స్కేల్ కల్పించినందుకు విఆర్‌ఏ కుటుంబాలు కెసిఆర్‌కు అండగా నిలవాలని కోరారు.

**ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు :** విఆర్‌ఏలకు పే స్కేల్ కల్పిస్తూ జీవో 81 విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విఆర్‌ఏ కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని విఆర్‌ఏల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ దాసరి వీరన్న అన్నారు. జీవో అమలు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి, సబ్ కమిటీ సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, కెటిఆర్,



పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వెట్టిచాకిరి నుండి విముక్తి చేసిన సిఎం కెసిఆర్ మా కుటుంబంలో ఎప్పటికి చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమల్లేష్, మండల అధ్యక్షులు పల్లెర్ల వెంకన్న, యాదగిరి, రమేష్, లింగయ్య, అశోక్, వినోద్‌రెడ్డి, జహంగీర్, మహబూబ్ అలీ, సైదులు, మాధవి, అనిత, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



**నల్లగొండటౌన్ జూలై 29 ప్రభాతవార్త :** జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆస్పత్రిని తనిఖీ చేసి ఆస్పత్రిలో కలియతిరుగుతూ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ముందుగా ఎమర్జెన్సీ వార్డును సందర్శించారు. తర్వాత పాలియేటివ్ కేర్ విభాగం సందర్శించి రోగులతో మాట్లాడారు. మందులు ఇస్తున్నారా..ఎన్ని రోజుల నుండి ఉన్నారని అడిగారు. పాలియేటివ్ కేర్ యూనిట్‌లో డాక్టర్ ఎవరు చూస్తున్నారు. రోగులకు అందుబాటులో ఉండాలి. రోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వైద్యచికిత్స అందించాలని సూపరింటెంట్‌ను ఆదేశించారు. జిల్లాలో ఎంత మంది క్యాన్సర్ రోగులు ఉన్నారు. ఎంత మందికి చికిత్స అందిస్తున్నారు అని డాక్టర్‌లను అడిగారు. మండల పిహెచ్‌సిల వారీగా పాలియేటివ్ కేర్ రోగుల జాబితా అందించాలని, ఎంత మంది దీర్ఘకాలిక రోగులు ఉన్నారు. వారికి ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు అని అడిగారు. మేల్ మెడికల్ వార్డును సందర్శించారు. డయాలసిస్ యూనిట్‌లో రోగులతో మాట్లాడి మందులు ఇస్తున్నారా, ఎక్కడ తీసుకుంటున్నారు అని అడిగారు. బయట మందులు తీసుకు న్నామని చెప్పడంతో ఆస్పత్రిలో మందులు ఉన్నవి, ఆస్పత్రిలోనే అందించాలని ఆదేశించారు. ఎంసిహెచ్ వార్డ్, ప్రసూతి గదులు, అంటినాటల్ పరీక్ష గది, లేబర్‌రూంలు, ఆపరేషన్ థియేటర్ పరిశీలించి ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి తెలుసుకున్నారు.

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

మేలో 601, జూన్‌నెలలో 534 డెలివరీలు జరిగాయని డాక్టర్లు తెలిపారు. ఏరియా ఆస్పత్రులు కూడా మౌలిక సదుపాయాలు కల్పించి పటిష్టం చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో ఆస్పత్రి సూపరిండెంట్ డా.లచ్చునాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కొండల్‌రావు, డి.సి.హెచ్.ఎస్ డా.మాత్రు, డిప్యూటి డి.ఎంహెచ్.ఓ డా.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



## ప్రమాదకంగా రహదారిపై గుంతలు



**నడిగూడెం, జూలై 29 ప్రభాతవార్త :** మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇరుకు రహదారికి తోడు మూడు, నాలుగు చోట్ల గుంతలు పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాహనాలు ప్రయాణిస్తుండడంతో గుంతలు మరింత పెద్దవిగా తయారవుతున్నాయి. వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండడంతో పలువురు వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నిత్యం ఈ రహదారి గుండా ఎఖ్లాస్‌ఖాన్‌పేట, రామాపురం, చాకిరాల, కోదాడ తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారిపై గుంతలు పడడంతో ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. మరమ్మత్తులు జరిపించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇరుకు రహదారి కావడంతో పక్క నుండి వెళ్లే అవకాశం కూడా లేదు. రహదారికి ఇరువైపులా వరి పొలాలు ఉండడంతో గుంతలను దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి గుంతల మరమ్మత్తులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## త్యాగాలకు ప్రతీక మొహర్రం

**- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



**నల్లగొండటౌన్ జూలై 29 ప్రభాతవార్త :** త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 27వ వార్డులో మొహర్రం సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బడేసాల్ సహబ్ చోటే సాల్‌సాబ్ సవారీలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మతాల కతీతంగా నిర్వహించే మొహర్రం పండుగను అందరు సోదరభావంతో నిర్వహించడం నిర్వహించడం అభినందనీ యమని, త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ అని, ఓల్డ్ సిటిలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఈద్గా వరకు, ఓల్డ్ సిటిని గోల్డ్ సిటిగా అభివృద్ధి చేయడం కోసం మళ్లీ కెసిఆర్‌ను గెలిపించుకొని నల్లగొండను అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు. అదేవిధంగా నల్లగొండ ఓల్డ్‌సిటి స్లాబ్‌కు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10లక్షలు కేటాయి స్తానని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, సిపిఎం నాయకులు హాశం, సుదాకర్‌రెడ్డి, సలీం, కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, కౌన్సిలర్లు పూజిత శ్రీనివాస్,అభిమన్యు, శ్రీను, ఎడ్ల శ్రీనివాస్, టౌన్‌పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ముభీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారుడు మెరుగు భానుప్రకాష్‌కి ఘనంగా సన్మానం



**ఆలేరు, జూలై 29, ప్రభాతవార్త:** ఆలేరు పట్టణ కేంద్రానికి మెరుగు భానుప్రకాష్ ఇటీవల బంగ్లాదేశ్ దాకాలో జరిగినటువంటి టార్గెట్ బాల్ అంతర్జాతీయ క్రీడలలో తెలంగాణకు క్రీడాకారుడు ఆలేరు ఫ్రెండ్స్‌క్లబ్ సభ్యులు భానుప్రకాష్ భారత జట్టు తరఫున పాల్గొనడం జరిగిందని, ఇట్టి టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ బంగ్లాదేశ్‌తో తలపడడంతో ఇట్టి ఫైనల్ మ్యాచ్లో భారతజట్టు వెండి పథకం సాధించడం జరిగిందని ఈ క్రీడలలో ఫ్రెండ్స్‌క్లబ్ సభ్యులు మెరుగు బానుప్రకాష్ ఉత్తమ ప్రదర్శించినందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కోఆపరేట్ బ్యాంక్ వైస్ చైర్మన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మదర్‌డైరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, జెడ్‌పీటీసీ పళ్ల వెంకట్‌రెడ్డి, ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్, యూత్ ప్రెసిడెంట్ పూల



శ్రవన్, డైరెక్టర్లు పత్తివెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల రూరల్, జూలై 29 ప్రభాతవార్త**

ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు అందించే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన ఎరసాని సురేష్ కుమారుడు గత రెండేళ్లుగా కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్సకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో స్థానిక నాయకులతో కలిసి బాలుని తల్లిదండ్రులు ఎమ్మెల్యే చిరుమర్తి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయనిధి నుండి రూ. 2.50 లక్షలు విలువైన ఎల్‌వోసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌వోసి పత్రాన్ని శనివారం నార్కెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో బాలుని తల్లికి అందజేశారు. ఇంకా చికిత్సకు అవసరమయ్యే మొత్తం ఖర్చులు తానే భరిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు బాలుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పాలెం మల్లేష్‌గౌడ్, నాయకులు తాటి బాలకృష్ణ, దేవతల శివ, ఎరసాని రవి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం

**నాగార్జునసాగర్, జూలై 29 ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది.శనివారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 515.30 అడుగులు 140.8451 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు 4848 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 6198 క్యూసెక్కులుగా ఉన్నది.శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగుల గాను శనివారం సాయంత్రానికి 833.50 అడుగులుగా ఉన్నది.

# పేద ఆడబిడ్డల పెండ్లిళ్ళకు పెద్దన్న సిఎం కెసిఆర్

**కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పేద ప్రజలకు ఆసరాగా నిలిచాం..**

**ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**

**గుర్రంపోడ్, జూలై 29, ప్రభాతవార్త :** గుర్రంపోడ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 130 మంది లబ్ధిదారులకు ఎంపిడిఓ కార్యాలయంలో ఒక్కొక్కరికి ఒక లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణ లక్ష్మి, షాధీముభారక్ చెక్కులను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాకా సిఎం కెసిఆర్ పేద ఆడపిల్లల పెండ్లికి భారం కావద్దని పేద ఆడబిడ్డల కోసం కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలని ప్రవేశపెట్టి ఆర్థికంగా చేయుతనందిస్తూ పేద ఆడబిడ్డల పెళ్ళిలకు పెద్దన్నగా మారాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని అన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన షాధీముబారక్, కళ్యాణలక్ష్మి వంటి అనేక పథకాలను అర్హులైన ప్రజలు ఆస్వాదిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఆడ పిల్లల పెళ్ళిళ్ళ కోసం ఏనాడు ఆలోచించలేదని, ఆడ పిల్లల పెళ్ళిళ్ళు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేదని, కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆడబిడ్డల పెళ్ళిళ్లకు లక్ష నూటపదహారు రూపాయలు వారి కుటుంబంలో ఒకరిగా ఉన్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, సర్పంచ్‌లు నాగరాజు నాయక్, చాడ చక్రవర్తి, జక్కల భాస్కర్, కామల్ల నరసింహ, కేసాని యాదగిరిరెడ్డి, బద్రి యాదయ్య, సల్వాజి నగేష్, చంద్రమౌళి, మాజీఎంపిటిసి కేసాని వెంకటరెడ్డి, ఎంపిటిసి పురం హేమలత వేణుగోపాల్, శేఖర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు, ధైద శ్రీనివాస్‌రెడ్డి, మేకల వెంకటరెడ్డి, తరి వెంకటయ్య, ఉపేందర్‌రెడ్డి, అయితగోని కృష్ణ గౌడ్, బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ర రమేష్, ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే నా ప్రయాణం

**పార్టీ మార్పు ప్రచారంపై స్పష్టత ఇచ్చిన ఉత్తమ్**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి విధేయతతో పనిచేసి ఐదు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపిగా ఎన్నికై ప్రజల మన్ననలను పొందానని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని కాంగ్రెస్ పార్టీతోనే తన ప్రయాణం కొనసాగుతుందని నల్లగొండ ఎంపి, మాజీ టిపిసిసి అధ్యక్షుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పార్టీ మారుతున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ స్పష్టత ఇచ్చారు. ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్‌లో కీలక పదవిలో ఉన్న ఓ నాయకుడు పార్టీలో తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలకు, పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు పంపించేలా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. 1994లో కోదాడ నియోజకవర్గంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ అధిష్టానం ప్రోత్సాహం, ప్రజల సహకారంతో ఐదుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపిగా గెలుపొందేందుకు ప్రజల మద్దతే కారణమన్నారు. తన భార్య పద్మావతిరెడ్డి కూడా 2014లో కోదాడ ఎమ్మెల్యేగా గెలుపొంది 2018లో ఓటమి పాలైనది అయినప్పటికీ నియోజకవర్గాన్ని, పార్టీ శ్రేణులను అంటిపెట్టుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలిగా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యమవుతుందన్నారు. ప్రజలే తమ కుటుంబం, పిల్లలుగా భావిస్తూ నిరంతరం ప్రజా సేవకే పనిచేస్తున్నామన్నారు. పార్టీలో పలు సమస్యలు, పరిణామాల పట్ల అసంతృప్తిగా ఉన్నానే తప్ప జాతీయ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి సంబంధించిన విధివిధానాలను



అనుసరిస్తానన్నారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా శాసనసభ, రాజ్‌భవన్ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సమస్యపై పి. చిదంబరం అధికారిక సర్వసభ్య సమావేశంలో తప్ప నేటి వరకు సీఎం కెసిఆర్‌ను కలవలేదని, మాట్లాడలేదని స్పష్టం చేశారు. తనకు ఎలాంటి వ్యాపారాలు, కాంట్రాక్టులు, భూ లావాదేవీలు లేవన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశరక్షణలో పనిచేసినందుకు గర్వపడుతున్నానన్నారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో భారత వైమానిక దళంలో ఫైటర్ పైలెట్‌గా పనిచేసిన అనంతరం రాష్ట్రపతి భవన్‌లో సీనియర్ అధికారిగా పనిచేశానన్నారు. ప్రజా జీవితంలో ఉండేందుకే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత 30 ఏళ్లుగా తమ జీవితం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు అంకితం చేశామన్నారు. సోషల్ మీడియాలో తమ గురించి తప్పుడు ప్రచారం చేస్తూ నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం తీవ్ర ఆవేదనను కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండిస్తూ కాంగ్రెస్‌తోనే తమ ప్రయాణం కొనసాగుతుందని ఉత్తమ్ స్పష్టం చేశారు.

## అనాధ గిరిజన ఐఐటి విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ క్రైం, జూలై 29 ప్రభాతవార్త :** చదువులో ప్రతిభ ఉండి, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో ఐఐటి)689)వ ర్యాంక్ సాధించిన నిరుపేద గిరిజన విద్యార్థి లావూరి బాలాజీనాయక్‌కు శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆర్థిక సాయం అందజేశారు. దామరచర్ల మండలం బొత్తలపాలెం బెట్టెతండాకు గ్రామానికి చెందిన లావూరి బాలాజీ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. అన్న సంరక్షణలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసిస్తూ అత్యంత ప్రతిభవంతుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఫీజు కట్టుకునే స్తోమత లేక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సంప్రదించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉన్నత చదువు కోసం రూ.50వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెట్టెతండా సర్పంచ్ లింగానాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఎఎంసి డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, ఎండి షోయబ్, వజ్రం, కోటేశ్వర్ రావు, శ్రావణ్‌రెడ్డి, గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌తో తయారు చేసే ఇటుకలు, టైల్స్ పై ఎక్కువ ప్రచారం చేయాలి : జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్



**సూర్యాపేట, ప్రభాతవార్త:** శనివారం పట్టణంలోని జామున నగర్ కంపోస్టు యార్డ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపోస్టు యార్డ్ ద్వారా హెచ్.డి పైప్ లకు ఎక్కువగా రా మెటీరియల్ అందించాలని సూచించారు. రా మెటీరియల్ తయారు విధానం ఇటుకలు, టైల్స్ లను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా వర్మీ కంపోస్టు విధానం ను పరిశీలించి మెలకువలు పాటించాలని తెలుపుతూ కంపోస్టు ఎరువు మరింత ఉత్పత్తి అయ్యేలా చూడాలని తెలిపారు. కుక్కల సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించి పట్టణంలోని వీ ధుల్లో తిరుగుతున్న కుక్కలను సంరక్షణ కేంద్రానికి తరలించాలని అలాగే పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ విధానాన్ని తప్పక అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం కేసారం, ఇందిరమ్మ ఫేస్ 3 లలో గల రెండు పడకల ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురాతన వేదాల్లో ధర్మ న్యాయం దాగి ఉంది

**సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీవాణి**



**ఆత్మకూర్ఎస్, జూలై 29, ప్రభాతవార్త:** ఆత్మకూర్ మానవ మనుగడకు ముందే వేద ధర్మ శాస్త్రాలు ఉన్నాయని వాటిని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో చట్టాలు న్యాయ విధానం అమల్లోకి వచ్చాయని సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శ్రీమతి పి శ్రీవాణి శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని జడ్జి దంపతులు విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత మనిషి జీవన విధానం సక్రమ మార్గంలో నడుచుకునేందుకు దోహద పడుతుంది అన్నారు. వేదాలు పురాణ చరిత్రల్లో మనిషి మనుగడ నడవడికల గురించి సంక్షిప్తంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఆలయాలు ప్రజల ఐకమత్యాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకస్వాముల వేదాంత రంగాచారి పూర్ణకుంబంతో జడ్జి దంపతులకు స్వాగతం పలికారు. తదుపరి అర్చన తర్వాత తీర్థప్రసాదాలు అందించి పట్టు వస్త్రములతో వారికి వేద ఆశీర్వచనం చేశారు. జడ్జి దంపతులు ఇంతటి పురాతన ఆలయాన్ని దర్శించడం ఎంతో సంతోషంగా ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తమ సిబ్బందితో జడ్జి దంపతులకి స్వాగతం పలికారు.

## మత సామరస్యానికి ప్రతీక మోహర్రం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, జూలై 29 ప్రభాతవార్త :**

మత సామరస్యానికి ప్రతీక మోహర్రం పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని బాబాసాహెబ్‌గూడెంలో శనివారం పీర్ల ఊరేగింపు వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లీంలు, హిందువులు కలిసి మెలిసి సోదర భావంతో నిర్వహించే పండుగ పీర్ల పండుగని, గ్రామాలలో పీర్ల ఊరేగింపు ప్రజల మధ్య ఐక్యతను, సఖ్యతను గంగా జమునా తెహజీబ్‌గా పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని అల్లాను కోరుతున్నామన్నారు.



# మొక్కల పెంపకం సామాజిక బాధ్యత



రెడ్డికాలనీ(మిర్యాలగూడ(క్రైం), జూలై 29 ప్రభాతవార్త

పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో శనివారం హరితహారం మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ విస్తృత మొక్కల పెంపకంతోనే జీవకోటి మనుగడ ముడిపడి ఉందని, ప్రతి జీవి మనుగడకు మొక్క ఆధారమని, మొక్కలను పెంచడంతో పర్యావరణ సమసత్యులతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మిర్యాలగూడ నియోకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బిఎల్ఆర్ బ్రదర్స్ మొక్కలను గ్రామాల్లో, వాడవాడల్లో నాటాలన్నారు. అనంతరం కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కోతులు పట్టణాల్లో ప్రజలు ఇబ్బంది పెట్టడానికి ఓ రకంగా మనమే కారమణమని, ఇప్పటికైనా మనం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. ఊరి బయట రహదారుల వెంబడి పిచ్చి మొక్కల్ని కాకుండా పండ్లను ఇచ్చే చెట్లను నాటినట్లయితే కోతులు జనం మధ్యలోకి రాకుండా గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మధుసూదన్‌రెడ్డి, వయిడిమర్రి రంగనాథ్, కౌన్సిలర్ రామకృష్ణ, పాతూరి ప్రసాద్, రాజేందర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, అశోక్, గిరి, చల్లా నాగేందర్, కోడిరెక్క ఇంద్రకుమార్, వెంకట్‌రెడ్డి, జనార్ధన్, సంతోష్, శివ, మొబైల్ శ్రీనివాస్, ఆర్టీసి రాజా, నందిపాడు అంజి, రామారావు, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా పొందండి..ధీమగా ఉండండి



**-రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి**

యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్), జూలై 29 ప్రభాతవార్త

అర్హులైన రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న రైతు భీమా పథకంలో చేరి, కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ధీమాగా ఉండాలని రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం తన స్వగ్రామమైన మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో రైతు భీమా పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల మధ్య వయస్సుల గల అడుగున రైతులందరికి ప్రభుత్వమే స్వయంగా రైతు భీమా ప్రీమియం చెల్లిస్తుందని, ఈ పథకం పట్ల సరైన అవగాహన లేని రైతులు పథకంలో చేరకపోవడంతో నిరుపేద రైతులు మరణిస్తే ఆయా కుటుంబాలు భీమా పొందలేకపోతున్నాయన్నారు. యాద్గార్‌పల్లిలో సుమారు 190 మంది రైతులు అర్హత కలిగి ఉన్నారని, వారందరూ ఆగస్టు 5లోగా వ్యవసాయాధికారులకు తమ దరఖాస్తులు స్వయంగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎఇఒ అజ్మీరా సైదులునాయక్, వార్డు సభ్యులు చిమట ఎర్రయ్యయాదవ్, బంటు ఎల్లయ్య, రైతులు కరుణాకర్‌రెడ్డి, గురుస్వామి, సత్యం, రామస్వామి, జానపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి బాపురావుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



మిర్యాలగూడ రూరల్, జూలై 29 ప్రభాతవార్త

అదిలాబాద్ ఎంపి సోయం బాపురావు కులాల మధ్య చిచ్చులేపేందుకు లంబాడీలు ఎస్‌టి జాబితా నుండి తొలగించాలని కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షాకు వినతిపత్రాన్ని ఇవ్వడంతో పాటు పత్రిక ప్రకటన ఇచ్చి లంబాడి, అదివాసుల మధ్య రెచ్చగొట్టి మరో మణిపూర్ మార్చేందుకు కుట్ర పన్ని అతనిపై కేసు నమోదు చేయాలని బంజారా సంఘాల అధ్వర్యంలో శనివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాఘవేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కులాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి బాపురావు లబ్దిపొందడం అలవాటుగా మారిందన్నారు. తక్షణం అయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బంజారా సంఘాల నాయకులు మాన్యానాయక్, సైదానాయక్, దశరథనాయక్, లాలూనాయక్, మురళిలున్నారు.

## మట్టపల్లి లక్ష్మినరసింహునికి రూ.50వేల విలువ చేసే వెండి ప్లేట్ బహుకరణ



మఠంపల్లి జూలై 29 ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.50 వేలు విలువ చేసే వెండిప్లేట్‌ను శనివారం బహుకరించారు. హైద్రాబాద్‌కు చెందిన బి.హేమసుందర్‌రెడ్డి శాలిని దంపతులు ఈ వెండి ప్లేట్‌ను బహుకరించారు. తన కుమారుడికి పుట్టుకతో మాటలు రాకపోవడంతో మాటలు వస్తే మొక్కు చెల్లించుకుంటామని గతంలోకోరుకోగా కుమారుడికి మాటలు రావడంతో రూ.50 వేల విలువ గల వెండి ప్లేట్‌ను స్వామి వారికి బహుకరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, పాలక మండలి సభ్యులు కండె వెంకటేశ్వర్లు, అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన

జాజిరెడ్డిగూడెం 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని పూర్వ తండాలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఉచితంగా మగ్గం వర్కర్‌లో శిక్షణ..ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 29 ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ సేవా సమితి అధ్వర్యంలో శనివారం ఉచిత మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సేవా సమితి కన్వీనర్, మిర్యాలగూడ పంచాయతీరాజ్ ఎఇ చిల్లంచర్ల అదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ సేవా సమితి ద్వారా ఉచితంగా 100మందికి మగ్గంవర్క్ నేర్పించాలని సంకల్పించామన్నారు. కార్యక్రమాన్ని మొదటి విడత 40మందితో ప్రారంభించామని, 45రోజులు శిక్షణ ఉంటుందని, ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకాలనీలో శ్రీ చైతన్య పాఠశాల ఎదురుగా శ్రీ సత్యసాయి సేవా సమితి కార్యాలయంలో సెల్‌ఫోన్లు 9440734425,9849246687ను సంప్రదించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆగస్టు 1 నుండి గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకా

ఆత్మకూర్ఎస్, జూలై 29, ప్రభాతవార్త:

పశువులకు గాలికుంటు నివారణ ఉచిత టీకా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి వేణుగోపాల్ కోరారు. ఆగస్టు 1 నుండి 30 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో అవాస ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలో 3 బృందాలుగా పూద్య బృందాలు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

## ఆర్అండ్‌బి బ్రిడ్జి శంకుస్థాపన

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని అమరవరం గ్రామంలో రూ.96 లక్షలతో చేపట్టిన ఆర్అండ్‌బి వంతెన నిర్మాణానికి ముఖ్య అతిథిగాశాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని, నియోజకవర్గంలో పంట పొలాలకు సంబంధించి 7 వంతెనలు మంజూరు చేయించుకున్నామని, రానున్న 4 నెలల్లో ఈ వంతెనలు పూర్తి అవుతాయని తెలియజేస్తూ నిరంతరం హు జూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సంక్షేమం కొరకే పని చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అన్నె శౌరెడ్డి, మార్కెట్ క మిటి మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కామిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 29 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కా ర్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారించాలి

ఆలేరు, జూలై 29, (ప్రభాతవార్త): గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సీఐటీయు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం సమ్మె 24వ రోజుకు చేరుకున్న సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం నుండి నిరసన తెలుపుతూ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ వేతన చట్టం నిర్ణయించిన కనీస వేతనం రూపాయలు 19000 వేతనంగా ఇవ్వాలని గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఆ సంఘానికి సంఘీబావం తెలిపేందుకు వచ్చిన ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు పర్మినెంట్ చేయాలని జీవో 51నీ సవరించాలని కారో బార్లు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కార్మికులందరికీ ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని



ఆయన అన్నారు. లేనియెడల గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, జేపీసీ మండల కన్వీనర్ జాలపాక రమేష్, బాబురెడ్డి, రామచంద్రయ్య, కొమురయ్య, ఉప్పలమ్మ, మల్లమ్మ, సమ్మెలో పాల్గొన్నారు.

# ఆలేరు ప్రాంతానికి డీసీసీ పదవి ఇవ్వాలి

## డీసీసీ అధ్యక్ష పదవి జనగాం ఉపేందర్‌రెడ్డికి దక్కేన్నా

ఆలేరు, జూలై 29, (ప్రభాతవార్త): ఆలేరు మండలంలోని కొల్లూరుకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రావాలని, ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రజలు తెలుపుతూ ఆలేరు నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారని, అనిల్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో డీసీసీ అధ్యక్ష ఖాళీ అవడంతో జనగాం ఉపేందర్‌రెడ్డికి దక్కాలని ఆయన 40 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లోనే నైతిక సామాజిక సేవలు చేస్తూ పొన్నరెడ్డి ఎమ్మెల్యేగా వదులుకొని నేటి వరకు పార్టీ మారని వ్యక్తి ఏకైక వ్యక్తి జనగాం ఉపేందర్‌రెడ్డి అని, రైతులకు సహకార సంఘాల ధర అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, విద్య వైద్యం సామాజిక సేవా కార్యక్రమాలు చేసేవారని ఆలేరు మండల కేంద్రంలో వాళ్ల తల్లిదండ్రుల పేరు మీద ఊరూరా ప్రయాణికులు సౌకర్యం కొరకు తన సొంత డబ్బులతో బస్సు షెల్టర్‌ను నిర్మించిన ఘనత జనగాం ఉపేందర్‌రెడ్డిదే అని, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొ ల్లూరు గ్రామంలో వాగు ఉధృ తంగా ప్రవ హి స్తుండడంతో పాడి రైతులు బాధ చూడలేక భారీ గోవతాడును ఔకరణ చేసిన సంఘటన కూడా ప్రజలు గుర్తు చేస్తున్నారు. అలాగే ఆలేరు మండల కేంద్రంలో మృతి చెందిన కుటుంబాలకు బియ్యం పంపిణీ, ఆర్థిక సహాయం అం దజేసిన సంఘటన కూడా



ఉన్నాయని అన్నారు. అలాగే ఐఎన్‌టీయుసీ కీలక బాధ్యతలను నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి హోదాలో ప్రస్తుతం కొనసాగుతున్న ఉపేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దక్కాలని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి అని న్యాయం జరగాలంటే డీసీసీ అధ్యక్ష పదవి ఉపేందర్‌రెడ్డికే ఇవ్వాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# జీపీ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

పెన్‌పహాడ్, జూలై 29 (ప్రభాతవార్త) గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు గత 24 రోజులుగా కొనసాగిస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ జీపి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల మనుగడకే నష్టం కలిగించే విధంగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ. 19 వేలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వలన చనిపోయిన గ్రామపంచాయితీ కార్మికులకు రూ. 10 లక్షలు ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు రణపంగ వెంకన్న, నకిరేకంటి నరసయ్య, దోసపాటి విజయ్, ఒగ్గు సత్తెమ్మ, ఎడవెల్లి ఎల్లమ్మ, నకిరేకంటి సత్యం, గోపాల్, దారావత్ బాలాజి, లక్ష్మయ్య, శ్రీను వాసు, వీరస్వామి, దూదియా తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా డ్రైనేజి వ్యవస్థ

ప్రభాతవార్త, సూర్యాపేట పట్టణంలోని ట్యాంక్ బండ్ వెనుక 30వ వార్డులో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉండడంతో శనివారం వార్డు కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్సూర్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ కంపచెట్లు గుబురుగా పెరిగి దుర్గంధం వెదజల్లుతుందని, మురుగు కాలువల్లో నీరు నిలువ ఉండి డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా తయారైందన్నారు. 30వ వార్డు సమీపంలోని ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్యాంకు బండ్‌ను అభివృద్ధి చేస్తున్న క్రమంలో డ్రైనేజి వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాలని మహాలక్ష్మి సూచించారు. ట్యాంకు బండ్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి డ్రైనేజి వ్యవస్థ విషయంలో కూడా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, ఉపాధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, కోశాధికారి సుశీందర్‌రెడ్డి, నాయకులు ధనుంజయ్‌గౌడ్, సైదులు, కరుణాకర్‌రెడ్డి, నాగరాజు, క్రాంతిరెడ్డి, అంజన్, లక్ష్మణ్, సతీష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాచారంలో బూత్ కమిటీ సభ్యుల ఎన్నిక

పెన్‌పహాడ్, జూలై 29 (ప్రభాతవార్త) రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని మాచారం గ్రామంతో పాటు ఆవాస గ్రామాలైన అనిరెడ్డిగూడెం, గుడిబండ తండా, మహారాజుల కాలనీకి సంబంధించి బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలను పరిశీలకులు కొణతం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా 120 మంది ఓటర్లకు ఒకరు చొప్పున ఇంచార్జిలను నియమించి బూత్ కమిటీలను నియమించినటుల తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో పరిశీలకులుగా విచ్చేసిన గొట్టిముక్కల రంగారెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు బూత్ కమిటీలే కీలకమన్నారు. అందరూ కష్టపడి గ్రామంలో మెజార్టీ ఓట్లను సంపాదించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లక బొబ్బయ్య యాదవ్, ఇటికాల శ్రీను, ముదిరెడ్డి రంగారెడ్డి, చిత్రం వేణుగోపాల్‌వర్మ, బొల్లేక దేవయ్య, గండమల్ల నాగార్జున, చిత్రం వెంకన్న, సింగిల్‌విండో డైరెక్టర్ గద్దం జగన్‌మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ భూక్యా నాగయ్య, వార్డు సభ్యులు పేరం మధు, నరేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మండుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె

మోతె, జూలై 29, (ప్రభాతవార్త): ఎంపీడీవో కార్యాలయం ముందు 24 రోజులుగా నిరసన దీక్ష కొనసాగిస్తున్న గ్రామపంచాయితీ కార్మికులు మనుగడకే నష్టం కలిగించే విధంగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వల్ల చనిపోయిన గ్రామపంచాయితీ కార్మికుడికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కారోబార్లను, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికులకు ఈఎస్, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని గ్రామపంచాయితీ కార్మికులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, కలగాని ఉపేందర్, కుర్ర యల్లయ్య, వెంకటేష్, నర్సయ్య, తిరపయ్య, వీరయ్య, గోపి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన వరద ఉధృతి - రాకపోకలు పునరుద్ధరణ

సూర్యాపేట రూరల్, జూలై 29 (ప్రభాతవార్త) సూర్యాపేట - మిర్యాలగూడ మధ్య ఉన్న భీమారం బ్రిడ్జిపై గత మూడు రోజుల నుండి మూసీ నది వరద ఉధృతి అధికంగా ఉండడం వలన రాకపోకలు పూర్తిగా నిలిపివేసిన విషయం తెలిసిందే. శనివారం వరద తగ్గుముఖం పట్టడంతో బ్రిడ్జిని పరిశీలించిన రూరల్ సిఐ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ వెంకన్నలు రాకపోకలు పునరుద్ధరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయిరాం, సిబ్బంది ఉన్నారు

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

సూర్యాపేట కల్చరల్, జూలై 29 (ప్రభాతవార్త) పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం దేవాలయంలో నిత్య పూజలతో పాటు గణపతి పూజ, మహాగౌరి అష్టోత్తర శత నామావళి పూజ, లక్ష్మీ అష్టోత్తరం, విష్ణు సహస్రనామావళి పారాయణం నిర్వహించి భక్తులు తీసుకువచ్చిన ప్రసాదాలు గౌరీదేవికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, పసుమర్తి కృష్ణమూర్తి, వనపర్తి సువర్ణలక్ష్మి, బిక్కుమళ్ల లక్ష్మీ, కృష్ణ, కలకోటి లక్ష్మయ్య, చిలుకల శ్రీనివాస్, స్వాతి, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు

పెన్‌పహాడ్, జూలై 29 (ప్రభాతవార్త) మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం మొహర్రం పండుగను కుల మతాలకతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పీర్ల ఊరేగింపు ఉత్సవంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మొహర్రం పండుగ హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక అని, ఈ పండుగ కులమతాలకతీతంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అసైదుల ఎక్కారి అంటూ పీర్లెత్తుకుని నృత్యం చేశారు. అంతే కాకుండా అందరూ పీర్ల పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. మొహర్రం పండుగలో భాగంగా ముస్లిం మహిళలు అందరూ గుంపుగా చేరి మొహర్రం విషాదగీతాలు పాడుతూ మాథం ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామిడి రేవతి పరంధాములు, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ మస్తాన్, మైబెల్లి, చాంద్, షఫీ, రఫీ, జానిమియా, సాజిద్, లత్తు, బాజీ, ఉస్మాన్, నాగుల్‌మీరా, మైబూస్, సైదాబీ, జానీబేగం తదితరులు పాల్గొన్నారు.

# అనాజిపురం, రాయిపహాడ్ గ్రామాల మధ్య చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలి

**భువనగిరి ప్రభాతవార్త:**

అనాజిపురం, రాయిపహాడ్ గ్రామాల మధ్య ఉన్న చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో అనాజిపురం, రాయిపహాడ్ గ్రామాల మధ్యన ఉన్న చిన్నేరు వాగును పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ.. చిన్నేరు వాగు కాల్వ దాటి రాయిపహాడ్ గ్రామంతోపాటు 10 గ్రామాల, తండాల ప్రజలు తమ అవసరాలు రీత్యా రోజు అనాజిపురం, భువనగిరి జిల్లా కేంద్రానికి చదువుల కోసం విద్యార్థులు, రైతులు తమ పొలాల దగ్గరికి వెళ్లడం, కార్మికులు వివిధ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకోవడానికి రోజు ఈ రోడ్డు నుండే ప్రయాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. చిన్న వర్షం పడిన షామీర్ పేట చెరువు నుండి నీళ్లువచ్చి వడపర్తి కత్వ నిండి బీబీనగర్, మోద్గుంపల్లి కాల్వ ద్వారా వచ్చిన నీళ్ల ఈ రెండు గ్రామాల రాకపోకలు 30 రోజుల నుండి 50 రోజుల దాకా నిలిచిపోవడం జరిగి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని వారు ఆవేదన వెల్లిబుచ్చారు. రైతులు తమ పొలాల దగ్గరికి పోవాలన్నా, విద్యార్థులు స్కూల్‌లకు కాలేజీలకు వెళ్లాలన్న, కార్మికులు పనులకు పోవాలంటే 30 కిలోమీటర్లకు పైగా తిరిగి రావలసి వస్తుందని అన్నారు. గతంలో కాలువ లోతు, నీటి వేగము తెలియక అనేక మంది కాలవు దాటుతూ ప్రాణాలు కోల్పోయారని నర్సింహ్మా తెలియజేశారు.



వర్షాలు పడ్డప్పుడు కాలువ వచ్చినప్పుడు జిల్లా అధికారులు, స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు వచ్చి చూసి బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఇప్పటికీ 20, 25 సంవత్సరాలు గడుస్తున్నాయని కానీ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదన మాత్రము నేటికీ ప్రకటించలేదని విమర్శించారు. ఇప్పటికైనా మాటలు మాని ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడడానికి వాళ్ల రవాణా సౌకర్యం మెరుగుపరచడానికి వెంటనే చిన్నూరు వాగుపైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ప్రాంత ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని నర్సింహ్మా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశం, ముచ్చపతి బాలయ్య, పాల సంఘం మాజీ చైర్మన్ గంగనబోయిన పాండు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కడారి కృష్ణ, సభ్యులు బొల్లపల్లి పరమేష్, వెంకటస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేట ఏకాదశి నగర సంకీర్తన

**రాజాపేట ప్రభాతవార్త:**

పద్మిని ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో శనివారం ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణసాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆయలం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు.

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన నిర్వహించడం జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. కార్యక్రమంలో సోమసాని రాజమల్లయ్య, బిరు శ్రీనివాసులు, ఎక్కల దేవి సోమరాజు దపంతులు, పెంట వెంకటేశం, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, పెద్ది సంతోష్‌కుమార్, నాల్ల శేఖర్, శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పొన్న సంతోష్, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల మనీష్, కుమావత్ నిహారిక, హర్షిత, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. మూలమూర్తులకు దాత మహాదేవ్ జ్యువెలర్స్ యజమాని నారాయణచే పూలమాలల అలంకరణ చేశారు.

# గిరిజనులను మోసం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

గిరిజనులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే అని కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివరాం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి తుర్కపల్లి మండల గిరిజనులను మోసం చేసుకుంటూ పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యే మరోమారు ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో తండాలను గ్రామపంచాయతీ చేస్తానని వల్ల నాయకుల ద్వారా తండా ప్రజలను రప్పిస్తూ మీ తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తానని మోసాలకు మరోసారి పాల్పడుతున్నారు అన్నారు. గిరిజనుల పై వీ ఎకు ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే మండలంలోని 38 తండాలను గ్రామపంచాయతీలుగా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నామని, గతంలో కేవలం 8 తండాలని గ్రామపంచాయతీలుగా చేసి అట్టి గ్రామపంచాయతీలకు భవనం లేక కిరాయి ఇండ్లలో నడుపుకుంటూ ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం కొత్త జీవో వచ్చినట్లయితే మా మండలంలోని 38 తండాలను గ్రామపంచాయతీలుగా చేయాలని, అలాగే గత మూడు సంవత్సరాలుగా రాజాపేట మండలంలోని రఘునాథపురం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్‌లను మండలాలుగా చేయాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల శ్రీనావాస్‌కు డాక్టరేట్

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోదాటి మల్లెమాల భర్త ఆకుల శ్రీనివాస్ డాక్టరేట్ సాధించారు. శనివారం మల్లెమాల వివరాలు తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ నుండి రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ వై.జయప్రకాష్ రావు పర్యవేక్షణలో సింథటిక్ అండ్ బయాలజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ హిటిరో సైక్లిక్ రింగ్ పెండెంట్ క్రోమోన్స్ అండ్ 1,2,3 ట్రైజోల్ ఐసాక్స జోల్ హైబ్రిడ్స్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి, పరిశోధన పత్రాన్ని రాయలసీమ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులకు సమర్పించిన అనంతరం వారు పరిశీలించి ఆకుల శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. బీబీనగర్ మండలం మగ్దూంపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ ఆకుల సత్తయ్య కుమారుడు ఆకుల శ్రీనివాస్ ఇంతటి ఘనత సాధించడం పట్ల గ్రామస్తులు, రాజపేట మండదలంలోని అధికారులు, ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎస్‌సి సెల్ కార్యదర్శిగా చల్లురు చిన్న పోచయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్‌సి సెల్ విభాగం కార్యదర్శిగా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన చల్లురు చిన్న పోచయ్యని నియమిస్తూ యాదాద్రిభువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు దర్జాయిహరిప్రసాద్ శనివారం నియమకాప్నాత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రితంకి, టీపీసీసీ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్యకి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌కి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంచ వీరరెడ్డికి, రాజాపేట మండల కానంరగెస్ పార్టీ నాయకులకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనను నియమించిన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ పట్ల విధేయతగా ఉంటానని తెలిపారు.

## యాద్రాద్రి భువనగిరి




# ఇమాం హుస్సేన్‌కు రక్తర్పణం

**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో మొహర్రం 10వ రోజు ఆషురా పురస్కరించుకొని శనివారం భువనగిరిలో మాతం ప్రదర్శన నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు జంపఖాన గూడెంలోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లాలోని బీబీకా అలావా వరకు, ర్రాతి హైదరాబాద్ చౌరస్తా నుంచి దర్గా కమాన్ ఇమాం ఖాసీం పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన చేపట్టారు. యువత కత్తులతో ఎదను బాదుకుంటూ ప్రవక్త మొహమ్మద్(స.అ) మనువడు ఇమాం హుస్సేన్ బలిదానంను స్మరిస్తూ రక్తం చిందించారు. దుష్ట పాలకుడైన మజీద్ నుంచి ఇస్తాం, మానవతా విలువలు కాపాడేందుకు తనతోపాటు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు 72 మంది కర్భలాలో ప్రాణాలను అర్పించారు. త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం పదో రోజు అషూరా పురస్కరించుకొని మాతం, విషాద గీతాలు ఆలపిస్తూ ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమాలలో శియా ముస్లిం సంఘం అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కల్బె హుస్సేన్, లాయక్ అలి, మహెది హుస్సేన్, అన్వర్ అలి ఆలిజాన్, రషీద్, తఖీ హుస్సేన్, సజ్జాద్ అస్గార్, సయ్యద్ అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్మగూడెం, మన్నెవారి పంపు మధ్య బీటీ రోడ్డు వెయ్యాలి

**భువనగిరి ప్రభాతవార్త:**



భువనగిరి మండలం హన్మపురం మదిరి కుర్మగూడెం గ్రామం నుండి మన్నెవారి పంపు పోయే రోడ్డు బీటీ రోడ్డుగా వేయాలని సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ.. గత 22 సంవత్సరాల క్రితం మెటల్ రోడ్డు వేశారు. కొంతకాలం తర్వాత ఆ రోడ్డు గుంతల మయం అయిందని, చాలా కాలం నుండి అధికారుల దృష్టికి ఎమ్మెల్యే, దృష్టికి గ్రామపంచాయతీకి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కావున ఆ రోడ్డు వర్షాలకు గుంతలుగా ఏర్పడడంతో రైతులకు, నాలుగు గ్రామాల ప్రజలకు, ఆటోలు, స్కూల్ బస్సులు రాకపోకలు ఇబ్బందికరంగా మారింది కావున ఇప్పటికైన స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి స్పందించి రోడ్డును వెంటనే బీటీ రోడ్డుగా మార్చి పనులు చేపట్టాలని ప్రజల తరపున రైతుల తరపున దయ్యాల నర్సింహ కోరారు. ఈ కార్యక్రంమలో శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, రైతులు గదిరెడ్డి గోపాలరెడ్డి, పన్నల రాజిరెడ్డి, లింగారెడ్డి, ప్రతాపరెడ్డి, తోటకురి చంద్రయ్య, వంగేటి పోచిరెడ్డి, తోటకురీ గణేష్, అశోక్, ముద్ధం యాదయ్య, తుమ్మేటి కొండల్, జాన చంద్రయ్య, మోటి కృష్ణ, కుసుమ రాములు, బల్ద మల్లయ్య, మోటే బిక్షపతి, మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకునే నిరసన తెలిపిన గ్రామపంచాయతీ కార్మికులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 24 రోజులకు చేరుకుంది. శనివారం సమ్మెలో భాగంగా కార్మికులు ఉరి వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆగబోదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యద్శి కసరబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి బూసి శేఖర్, కోశాధికారి తూటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు పలుగుల్ల ప్రశాంతి, ధానావత్ మల్లేష్, భూక్యా బాలాజీ, గోపాల్, బాచ్య, గోవిందు, పద్మ, పోచమ్మ నల్ల కరుణకార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి

*తిరుమలగిరి 29 ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ప్రత్యేక పథకాలతో వివిధ వర్గాలకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసరా పెన్షన్లు ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి వంటి పథకాలతో పాటు దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ కార్యక్రమాలు వంటి అమలు చేస్తూ వివిధ వర్గాలకు లబ్ధి చేకూర్చుతున్నారని అన్నారు. దళిత బంధు తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలానికి పూర్తిస్థాయిలో దళితులందరికి 10 లక్షల చొప్పున 2223 మందికి అందజేశామని చెప్పారు. మిగిలిన మండలాల్లో దళితులకు యూనిట్లు అందించడానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. బిసి బంధు కింద 14 రకాల కులాలకు విడతల వారీగా లక్ష రూపాయల చొప్పున నిధులు అందజేస్తామని అన్నారు. గృహలక్ష్మి పేరుతో సొంత ఇల్లు జాగా ఉన్న వారికి ఈ పథకి కింద మూడు లక్షల రూపాయలు అందజేస్తామని చెప్పారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విద్య, వైద్య పరంగా గ్రామీణ ప్రాంత పేదలకు విద్య, వైద్యం అందించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి




ప్రజలు అండగా నిలవాలని కోరారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశం పెట్టుకోని విధులకు సెలవు పెట్టకుండా గైర్హాజరైన వెటర్నరీ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారికి సూచించారు. మండల విద్యాధికారి, మండల తహసీల్దార్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి ఎవరు హాజరు కాకున్న వారిపై చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, జడ్పిటిసి దూపటి అంజలి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

*నాగారం 29 ప్రభాతవార్త*

అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఉన్న ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కూరం మణి వెంకన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం కింద మహిళల పేరు మీద సొంతింటి నిర్మాణం కోసం 3 లక్షల రూపాయతలో 3 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 1100 మందికి దళిత బంధు 1000 మందికి బిసి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ శాఖలు చేపట్టిన పనులపై ఆయా అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, పిఏసిఎస్ చైర్మెన్లు పాలేపే చంద్రశేఖర్, గుడిపాటి సైదులు, వైస్ ఎంపిపి



గుంతకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభరాణి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*నాగారం 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరే అల్లయ్య, కల్లెట్లపల్లి సోమక్క, డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ యానాల నరసింహారెడ్డి తండ్రి రవీంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, పరుశరాములు, కిరణ్, మహేష్, రాజు, చంద్రమౌళి, వెంకటనారాయణ, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల షెడ్ నిర్మాణానికి విరాళం

*నాగారం 29 ప్రభాతవార్త*



నాగారం మండలం పస్తాల గ్రామంలో పీర్ల షెడ్ నిర్మాణానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ రూ.20 వేలు విరాళంగా అందజేశారు. శనివారం మొహరం వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ విరోచిత త్యాగాలకు ప్రతీక మొహరం అని ప్రజల కోసం నిరంకుశ పాలన అంతం కోసం విరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన హజ్రత్ ఇమాన్ హుస్సేన్ స్ఫూర్తి అని తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు మత సామరస్యాలకు అతీతంగా జరుగుతున్న పండుగ మొహరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చందన

*నాగారం 29 ప్రభాతవార్త*

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ఉత్తమ మహిళ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని మిషన్ భగీరథ ఏఈ చందనకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ ఎవరైనా కనబరిస్తే ఎప్పుడైనా గుర్తింపు లభిస్తుందని అందుకు నిదర్శనమే ఈ ప్రశంసా పత్రం అని సూచించారు. అనంతరం శాలువాతో ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీకాంత్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకలు



*నాగారం 29 ప్రభాతవార్త*

మత సామరస్యానికి ప్రతీకైన మొహరం పండుగ వేడుకలను మండలంలో ప్రజలు శనివారం ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఆయా గ్రామాలలోని ప్రజలు పీర్ల కొట్టాల వద్ద నృత్యాలు చేశారు. అనంతరం గ్రామాలలో పీరీలను ఊరేగింపు చేసి రాత్రి కర్బలాకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

*తిరుమలగిరి 29 ప్రభాతవార్త*



తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో వివిధ హోదాలో పనిచేస్తున్న 21 వేలకు పైగా ఉన్న శిక్షణ ఉద్యోగులు 15 సంవత్సరాలుగా విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్య అభివృద్ధికై తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. రోస్టర్ మెరిట్ రూలింగ్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా క్రమబద్ధీకరణకు అర్హత కలిగి ఉన్నామని అర్హతలు ఉన్నప్పటికి నేటికి క్రమద్ధీకరణకు నోచేకోలేదని తెలిపారు. ఒడిశా, హర్యానా, ఢీల్లీ, మహారాష్ట్ర రాష్ట్రాలలో క్రమబద్ధీకరణ జరిగిందని వాటిని దృష్టిలో ఉంచుకొని మన ప్రభుత్వం కూడా క్రమబద్ధీకరణ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌ఎస్ఏ జెఏసీ ఉద్యోగులు పి.శ్యామ్, సోమేష్, సుశ్మిత, కవిత, సిఆర్‌పి సత్యనారాయణ, రేణుక, లత, సునిత, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాల కెజిబివి, యుఆర్‌ఎస్, ఎంఆర్‌సి, సిఆర్‌పి, బోధన టెక్నికల్, నాన్ టెక్నికల్, టిఎస్‌ఎంఎస్, కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

*జాజిరెడ్డిగూడెం 29 ప్రభాతవార్త*



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అర్వపల్లి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 24వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తులో చెరువులో పడి వ్యక్తి మృతి

*జాజిరెడ్డిగూడెం 29 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని అర్వపల్లి శివారులో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పగిడిమర్రి రాజు(45) రామన్నగూడెం శివారులోని గౌండ్లకుంటలో కాలకృత్యాల కోసం వెళ్లగా ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

## గ్రామ పంచాయితీ సిబ్బంది కుటుంబాల బాధలను ముఖ్యమంత్రి అర్ధం చేసుకోవాలి

మేళ్ళచెరువు జూలై 29 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 24వరోజు గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల సిబ్బంది సమ్మె వివిధ రకాల నిరసన కార్య క్రమాలు నిర్వహించారు. సమ్మె శిబిరంనుంచి సిబ్బంది సంఘ అధ్యక్షులు అన్నెంపంగువెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగుల కుటుంబాల బాధలను రాష్ట్ర ముఖ్యమంత్రి అర్ధం చేసుకొని తమ న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని అన్నారు. గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, కనీస నెల వేతనం రూ.25వేలు ఇవ్వాలని, న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో వసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం , చినపంగు కోటయ్య, కేతవరపు సైదులు, సాదా వెంకన్న,



ఉపేందర్, కిరణ్, నాగరాజు, సైదావారి, నవీన్, చలమంచి వెంకటేశ్వర్లు, వీరయ్య, నాగిరెడ్డి, కాశయ్య, భూక్య సైదా, మోషయ్య, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతది, సీతమ్మ, కుమారి, అప్పమ్మతోపాటు అన్ని గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు, వివిధ స్థాయిల్లో పని చేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.




## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్ళచెరువు జూలై 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఏకాదశి సందర్భంగా వ్రతాలు, పల్లకీసేవలు, అభిషేకములు,కుంకుమార్చనలు, విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణములు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వ్యవసాయ పనులు

- కూలీల కొరతతో రైతుల ఇక్కట్లు
- డ్రంసీడర్‌తో విత్తనాలు చల్లడానికే రైతుల ప్రాధాన్యత

నేరేడుచర్లటౌన్ జూలై 29 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో సాగర్ కాలువ నీరు విడుదల చేయనప్పటికీ బోర్లు, బావులు, చెరువుల కింద వానాకాలం పంట సాగు పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే చాలా మంది రైతులు, నారు పెంచినవారు పొలాన్ని దమ్ము చేసుకొని నాటుపెడుతున్నారు. నాటుకు సిద్ధంకాని వారు, మడులు పెంచిన రైతులు నాటుకు తమ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. నాటు పెట్టడానికి కూలీల కొరత తీవ్రంగా ఉందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలీల కొరతతో నాటు పెట్టడానికి కూలీల రేటు దాదాపు రెట్టింపు అయినట్లు రైతులు పేర్కొన్నారు. దీంతో నారు పెంచిన రైతులు డ్రం సీడర్‌తో నాటు పెట్టుకుంటున్నారు. మరికొంత మంది రైతులు నాటు పెట్టడానికి బదులు విత్తనాలు చల్లడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధానం వలన నారుమడి పెంచాల్సిన అవసరం లేకుండా కూలీలతో పని లేకుండా నాటు పెట్టుకుంటున్నారు. బావులు, బోర్లు, చెరువుల కింద రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కాగా సాగర్ ఆయకట్టు రైతులు కృష్ణ పరివాహక ఎగువ





ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన త్వరితగతిన సాగర్ ప్రాజెక్ట్ నుండి సాగునీరు విడుదల అవుతుందని ఆశతో నారుమళ్లు పెంచుకొని వానాకాలం పంట సాగుకు సిద్ధంగా ఉన్నారు. గత వారం వరకు వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటి కనీసం నారుమళ్లకు నీరందక ఇబ్బంది పడ్డ రైతులు ఇటీవల కురిసిన వర్షాలతో వానాకాలం పంట సాగవుతుందని ధీమాతో వ్యవసాయ పనుల్లో అన్నదాతలు నిమగ్నమైనారు.

## సాంప్రదాయ సిద్దంగా మొహర్రం

నేరేడుచర్లటౌన్ జూలై 29 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలో మొహర్రం పండుగను సంప్రదాయసిద్దంగా శనివారం జరుపుకున్నారు. మొహర్రం పండుగను తెలుగు ప్రాంతాలలో పీర్ల పండుగ అంటారు. మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మొహర్రం మాసంలో 10రోజులపాటు పీర్ల చావిడిలో పీర్లను ఉంచి 10వరోజు మొహర్రంనాడు పీర్లను ఊరేగిస్తారు. దైవప్రవక్త మహమ్మద్ మనవళ్ల హసన్, హుస్సేన్‌ల వీరోచిత ప్రాణత్యాగానికి జ్ఞాపకం చేసుకుంటూ ప్రేమతో పీర్లను ఊరేగిస్తూ రక్తం కారేలా ఒళ్లు కోచుకుంటూ కొరడాలతో కొట్టుకుంటారు. పీర్ల ఊరేగింపులోముస్లింలతోపాటు హిందువులు కూడా పాల్గొంటారు.

## మేళ్ళచెరువు తహసిల్దార్ దామోదర్‌రావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి


మేళ్ళచెరువు జూలై 29 ప్రభాతవార్త

మేళ్ళచెరువు మండల తహసిల్దార్ కొల్లు దామోదరరావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర, జిల్లా అధికారుల నుంచి శనివారం ఆదేశాలు అందాయి. మండల ప్రజలకు మంచిగా సేవలందిస్తూ ఉత్తమ తహసిల్దార్‌గామండలంలోని అన్ని గ్రామాలలో పేరు తెచ్చుకొని తహసిల్దార్ దామోదరరావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించడం పట్ల మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరు ప్రతి ఒక్కరు హృదయపూర్వకంగా హర్షంవ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, స్థానిక సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇమామ్, ఎంపిడిఓ మహమ్మద్ ఇసాక్ హుస్సేన్, ఎస్‌ఐ సురేష్‌యాదవ్, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల విద్యాధికారి సైదానాయక్, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గార్లపాటి వాసుదేవరావు, మంత్రిప్రగడ శశిధర్‌తోపాటు పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు దామోదరరావుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలను సద్వినియోగపరుచుకోండి

నేరేడుచర్లటౌన్ జూలై 29 ప్రభాతవార్త



తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అందించే పథకాలను సద్వినియోగపరుచుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం రూ.100కోట్లు బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను వివేకానంద విదేశీ విద్యాపథకం, ఔత్సాహిక పారిశ్రామిక రంగం బెస్ట్ స్కీం పథకానికి శ్రీకారం చుట్టి దరఖాస్తులు కోరుతుందని ఇట్టి పథకాలకు సంబంధించినదరఖాస్తు పత్రాలను తయారు చేసుకొని ఆగస్ట్ 31వ తారీకులోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ఫణికుమార్‌శర్మ కోరారు.

## రైతు భీమా ప్రొసిడింగ్ కాపీ అందజేత

అడ్డగూడూరు 29 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పులిపలుపుల యాదగిరి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆయన భార్యకు రైతు భీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 లక్షల ప్రొసిడింగ్ కాపీని శనివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి దర్శనాల అంజయ్యతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగులపెల్లి దేవగిరి, గజ్జెల్లి రవి, పరమేష్, అరవింద్, రమేష్, నరేష్, సురేష్, నరేందర్, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

తిరుమలగిరి,29జూలై,ప్రభాతవార్త:

గిరిజనులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో తీజ్ పండుగ ప్రధానమైనదని , తమ కులంలోని అవివాహితులైన యువతులు జరుపుకునే పండగ తమ కుల సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని రూప్లా తండాలో జరిగిన తీజ్ పండుగ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగాఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో,పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,తొమ్మిదిరోజులు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టల్లో మొలకలను పెంచి గిరిజన సంస్కృతి ,సంప్రదాయాలతో మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) ఎంపిపి అంగోతు భగవాన్‌నాయక్, నాయకులు దస్‌సింగ్‌నాయక్, రవి నాయక్,కిట్టు నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక మొహారం

తిరుమలగిరి,29జూలై,ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా కులమతాలకు అతీతంగా,మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహారం పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.పీర్ల పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని పీర్లకొట్టం వద్ద శుక్రవారం రాత్రి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులు,గ్రామస్తులతో కలిసి అలావా ఆడారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు రామచంద్రయ్య, జానయ్య,మడుపు వెంకటేశ్వర్లు,కృష్ణ,గురవయ్య, సైదులు,నాగయ్య,రాము, నాగరాజు, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

*మర్రిగూడ, జూలై 29 ప్రభాతవార్త*

మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్నర కార్మికుల వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె తప్పదని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. వచ్చే తక్కువ వేతనాలు కూడా సక్ర మంగా ప్రతి నెలా రాకపోవడంతో కార్మికులు సమస్యలతో సతమతమవుతూ మానసిక వేధన అనుభవిస్తున్నా అధికారులకు పట్టింపు లేకపోవడం విచారకర మన్నారు. జీవో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. మిషన్ భగీరథలో కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలని కోరారు. ప్రతి నెలా వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె వెంకటేశ్వర్లు, చెలం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోలోజు శివశంకరాచారి, ఉపాధ్యక్షులుగా వరప్రసాద్, ఫణీందర్, మిడిదొడ్డి వెంకటయ్య, సహాయ



కార్య దర్శిగా గాడి వరుణ్, శివకృష్ణ, కోశాధికారిగా నల్లపు నాగరాజు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు మల్లేష్, సాయి, శివకృష్ణ, శ్రీను, శ్రీకాంత్, నవీన్, వరప్రసాద్, కొర్ర బాలు, కిరణ్, రాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రె పొటేల్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామపంచాయితీ కార్మికులు

*మర్రిగూడ, జూలై 29 ప్రభాతవార్త*

ˇమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 24 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులు శనివారం వినూత్న రీతిలో గొర్రె పొటేల్‌కు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికులను రెగు ్యలర్



చేయడంతో పాటు మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించడంతో పాటు పీఎఫ్, ఈఎస్‌ఐ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రూ. 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హను మంతు, ఊరుపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, అమ్రాబాద్ సునీత, ఒంపు ముత్తమ్మ, ఐతపాక పద్మ, జిల్లా అమృత, పోలే అంజమ్మ, సిలివేరు వెంకటయ్య, నల్లవెల్లి యాదయ్య, గుండెపురి నరసింహ, కొమ్ము శివాజి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయండి

### - 100వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

*మునుగోడు జూలై 29 ప్రభాతవార్త*

న్యూఫార్మా కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలంటూ మండలపరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా వ్యతిరేక కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 100వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా శనివారం అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షులు బీమనపల్లి సైదులు మాట్లాడుతుపచ్చని పల్లెలలో ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వడం వలన వాటి నుంచి వచ్చే విష వ్యర్ధ పదార్ధాలతో గాలి, నీరు, నేల కలుషితమై జీవన మనుగడ అంధకారంలో పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే కాలుష్య విష కంపెనీల అనుమతులు రద్దు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటి గౌరవ సలహాదారులు పోగుల సుధాకర్‌రెడ్డి, గ్రామ వ్యతిరేక కమిటి అద్యక్షులు నందిపాటి వెంకన్న, ఆకుల లింగ స్వామి, సింగనేని కన్నయ్య, మునుకుంట్ల గోపాల్, జాజుల నర్సింహ, సురిగి లింగస్వామి, పంతంగి రమేష్, మహేశ్వరం వేణు, జాజుల శంకరయ్య, పంతంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నామాపురంలో గొర్రెల పంపిణీ

*మర్రిగూడ, జూలై 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొల్ల కురుములకు గొర్రెల పంపిణీ రెండవ విడతలో భాగంగా శనివారం మండల పరిధిలోని నామాపురం గ్రామంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ఆధ్వర ్యంలో గొల్ల కురుమలకు 24 యూనిట్లను గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టి సమర్ధ వంతంగా అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా గొల్ల కురుమల సంక్షే మం, ఆర్థికాభివృద్దికి గొర్రెలను పంపిణీ చేస్తుందన్నారు. లబ్దిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఎంపిటిసి పూరి పక్క సరిత నాగేష్, మాజీ సర్పంచ్ గంటా సరిత కృష్ణసాగర్, గ్రామశాఖ అధ్యక్షుడు బట్టు వెంకటేష్, కొ ంపెల్లి నాగరాజుగౌడ్, లపంగి భిక్షం, శ్రీనివాస్, పశు వైద్యాధికారి పాల్, సహాయ వైద్యులు ఎల్లేశ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ

### - మండలకేంద్రంలో ఘనంగా పీర్ల ఊరేగింపు

*మునుగోడు జూలై 29 ప్రభాతవార్త*

కులాలకతీతంగా హిందు, ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగను ఘనంగా జరుపుకునా ్నరు. మొహర్రం పండుగ అనా దిగా తెలంగాణ సంస్కృతిలో భాగంగా ప్రతి పల్లెలో గొప్పగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మండలకేంద్రంలో శనివారం పీర్లకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పీర్లను ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో దులావ్ ఆడుతూ వాడవాడలా భక్తుల కోరికలు నెరవేరాలంటూ ఊరేగింపు చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థానికఎస్‌ఐ వెంకటేశ్వర్లు మొక్కులతో పీర్లను ఆరాధించారు. పండుగ నిర్వహించిన వారిలో దుబ్బ వెంకన్న, రేవల్లి మారయ్య, చిలుముల మదార్, చిలుముల సైదులు, దుబ్బ పురుషోత్తం, దుబ్బ అనిల్, దుబ్బ ప్రసాద్, జీడిమడ్ల సునీల్, సులేమాన్, వంశీ, యాట నరేష్, దుబ్బ సాయిచరణ్, యంపల్ల కృష్ణరాజ్, రేవెళ్లి నరేష్, ముజువారి, ఎస్.కె.అలీ తదితరులు పాల్గొన్నారు.






## మత సామరస్యానికి ప్రతీక మొహరం

### ...పల్లె రవికుమార్

*చండూరు,29జులై,ప్రభాతవార్త:*



మొహరం పండుగ మత సామరస్యానికి ప్రతీక అని రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. శనివారం ఇడికూడ గ్రామంలో జరిగిన పీర్ల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లీం ప్రజలు పీర్ల పండుగ జరుపుకోవడం విశేషం అన్నారు. అనంతరం గ్రామస్తులు, ముస్లీం మత పెద్దలతో కలిసి పీర్లను ఊరేగింపు జరిపారు. గట్టుప్పల్, చండూరు మండలాల పరిధిలోపలు గ్రామాలలో మొహారం పండుగను శనివారం భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్లకృష్ణారెడ్డి ఊరేగింపుకు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఘని, ఎండి సత్తార్, ఖాదర్, రాజాక్, కోడి గిరిబాబు, వంగూరి యాదయ్య, పాలకూరి నాగరాజు, జవేద్, బెల్లంకొండ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు సాయం

*చండూరు,29జులై,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోగల ఉడతలపల్లి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు తన వంతు సాయంగ మండల బిజెపి అధ్యక్షుడు కొరిమి ఓంకారం 30వేల రూపాయలను స్థానిక ఎస్ఐ ఉప్పు సురేష్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంతా ఎస్ఐ సిసి కెమెరాల ఏర్పాటుకు సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్డీవోగా పదోన్నతి

*చండూరు,29జులై,ప్రభాతవార్త:*



చండూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న అర్చనరెడ్డి ఆర్డీవోగా పదోన్నతి పొందారు. ఇంతకాలం ఆమె చండూరులో అందించిన సేవలను ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది కొనియాడి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే నోముల భగత్

*నిడమనూరు, జూలై 29 ప్రభాతవార్త*



నిడమనూరు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్య ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారన్న విషయాన్ని తెలుసుకున్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, బొల్లం సైదులు, లకమాల మధుబాబు, ఆడిమల్ల భాస్కర్, కోమటి వెంకన్న, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ కావాలి

## వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య సేవలు పేద ప్రజలకు చేరువ కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. వైద్యశాఖ డాక్టర్లు, ప్రోగ్రాం అధికారులు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్షించారు. సబ్ సెంటర్ భావనాల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 257 సబ్ సెంటర్లు ఉన్నాయని, 52 ప్రభుత్వ భవనాలలో 205 ప్రైవేట్ భవనాలలో పని చేస్తున్నట్లు జిల్లా వైద్య శాఖ అధికారి వివరించారు. 164 సబ్ సెంటర్ భవనాలు నిర్మాణంకు మంజూరు చేయగా 24 తెలంగాణ వైద్య మౌళిక సదుపాయాల సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టగా 7 పూర్తి అయినట్లు వైద్య అధికారులు వివరించారు. మిగితా సబ్ సెంటర్ భవనాల నిర్మాణం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా నిర్మాణంలను మానిటర్ చేయుటకు నోడల్ అధికారిని నియమించాలని డియంహెచ్ఓను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రిల్లో సీమాంక్ సెంటర్లలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్టులను వారం రోజుల్లో నియమించాలని, డెలివరీలను పెంచాలని అన్నారు. ఆశా, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సెంటర్లలో పోషకాహారం లోపంతో ఉన్న పిల్లలను పరీక్షించి అవసరమైన వారిని సిడిపిఓ సమన్వయంతో సబ్ సెంటర్లలో పరిశీలించి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి పోషకాహార పునరావస కేంద్రం (న్యూట్రీషన్ రీహబిటేషన్ సెంటర్)కు పంపించాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు కలిసి సమన్వయంతో పని చేయాలని అన్నారు. రెగ్యులర్ సమావేశాలు నిర్వహించి సమీక్షించాలని అన్నారు. ప్రతి రోజు ఎంత మంది చూస్తున్నారు. నివేదిక అందించాలని ఆదేశించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో హియరింగ్, డెంటల్, ఆప్తామలిక్ల పనితీరు తెలుసుకున్నారు. 108,102 అంబులెన్స్ల పనితీరు ఎక్కడ పని చేస్తున్నాయి తెలుసుకున్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్లో 134 పరీక్షలు చేస్తున్నట్లు కలెక్షన్ సెంటర్ల నుండి శాంపిల్స్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్ టి.హబ్కు టెస్ట్లకు రిఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరిలు, సి.సెక్షన్ కేసులు కెసిఆర్ కిట్లు పంపిణీ సమీక్షించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిల్లో జరిగే డెలివరీలలో 58శాతం సాదారణ డెలివరీలు జరుగుతున్నట్లు, 42శాతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డెంగ్యూ, క్షయ వ్యాధి కేసులు సమీక్షించారు. జిల్లాలో 15 డెంగ్యూ కేసులు ఉన్నాయని వైద్య అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి శాంపిల్ పంపి టెస్ట్ చేసిన తర్వాత మాత్రమే ప్రకటించాలని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో హెచ్.ఐ.వి. నిర్ణారణకు ఎలిసా టెస్ట్లు నిర్వహించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కొండల్రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లచ్చునాయక్, డిప్యూటీ డియంహెచ్ఓ డా. వేణుగోపాల్రెడ్డి, డిసిహెచ్ఎస్. డా. మాతృ, మహిళా శిశుసంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్దుల శాఖ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణిలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీలో స్పీడ్ పెంచిన కుంభం అనిల్కుమార్రెడ్డి

## -పరిశీలిస్తున్న పైళ్ల శేఖర్రెడ్డి వర్గం



**భువనగిరి ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నుండి ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కుంభం అనిల్కుమార్ రెడ్డి పార్టీ ముఖ్యులను కలుస్తూ స్పీడు పెంచుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తర్వాత ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఐటీ మంత్రి కేటీఆర్ను, కేసీఆర్కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన జిల్లా మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్రెడ్డిని కుంభం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుంభం యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయాలను చర్చించినట్లు తెలిసింది. కుంభం పార్టీలో చేరడం పైళ్ల శేఖర్రెడ్డికి ఇష్టం ఉన్నా! లేకున్నా! ఆయన చేరిక జిల్లా మంత్రి జగదీశ్వర్రెడ్డి కనుసైగల మీద పార్టీ అధిష్టానం నిర్ణయంతోనే జరిగిందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. టికెట్ విషయంలో కుంభం తనకు అడ్డంకి అయితాడు ఏమోనని అనుమానంతో పైళ్ల శేఖర్రెడ్డి వర్గీయులు అనిల్కుమార్ రెడ్డి పార్టీలో వేస్తున్న కదలికలను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు తెలిసింది. కుంభం పార్టీలో చేరిన రోజే బీఆర్ఎస్ కార్యకర్తలు భువనగిరి టిక్కెట్ కుంభంకు ఇచ్చి, పైళ్ల శేఖర్రెడ్డిని ఆలేరు నుండి పోటీ చేయిస్తారని ఊహాగానాలు వినిపించాయి. ఊహాగానాలతో కార్యకర్తలు ఆందోళన చెందుతారని ఉద్దేశంతో కేసీఆర్ ఇటీవల కుంభంకు భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లుగా ప్రకటన చేశారు. ఈ ప్రకటన పైళ్ల శేఖర్ రెడ్డి వర్గీయులను శాంత పరిచిన, అనుమానం వారిని వెంటాడుతూనే ఉంది. ప్రతి రాజకీయ పార్టీ బీసీ నినాదాన్ని ఎత్తుకున్న నేపథ్యంలో అధికార పార్టీ సైతం బీసీలకు టికెట్లు ఇచ్చే కోణంలో ఆలోచన చేస్తున్నది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శరవేగంగా జరుగుతున్న రాజకీయ మార్పులలో భాగంగా అధికార పార్టీకి గెలుపు గుర్రాలే కావాలని లక్ష్యంలో సిట్టింగ్ అభ్యర్ధులను మార్చే యోచనలో ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కుంభ అనిల్కుమార్రెడ్డిని భువనగిరి నుండి, పైళ్ల శేఖర్రెడ్డిని ఆలేరు నుండి ఎన్నికల రంగంలోకి దించి గొంగిడి సునీత మహేందర్రెడ్డికి ఎమ్మెల్సీ లేదా సమచితమైన గౌరవ స్థానాన్ని కల్పించే ఆలోచనలో సైతం అధికార పాఠ్ఠ నాయకత్వం ఉన్నట్లుగా తెలుస్తుంది. కుంభం అనిల్కుమార్ రెడ్డి బీఆర్ఎస్లో చేరడంతో పార్టీకి బలం చేకూరడం ఏమో కానీ పార్టీ ఎమ్మెల్యే స్థానాలకే సమస్యలు ఏర్పడుతున్నాయని ఆ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంభ అనిల్ కుమార్రెడ్డిని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా, పైళ్ళ, గొంగిడి సునీత మహేందర్రెడ్డిలను యదావిధిగా సిట్టింగ్ స్థానాల నుండి పోటీ చేయిస్తే, కార్యకర్తల్లో ఐక్యత రాగం వినిపిస్తుంది. కానీ మార్పులు చేర్పులు జరిగితే గెలుపోటములు సమానంగా చూడాల్సి స్తుందని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కేశవ్ పాటిల్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్గా హేమంత్ కేశవ్పాటిల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా సూర్యాపేట జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న హేమంత్ కేశవ్పాటిల్ను కోమరంభీం ఆసీఫాబాద్ జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్గా బదిలీ చేసిన ప్రభుత్వం తిరిగి నల్లగొండ జిల్లా కలెక్టరేట్లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ చాంబర్లో స్థానిక అధనపు కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్గా బాధ్యతులు స్వీకరించే ముందు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## నూతన సమీకృత కలెక్టరేట వేగవంతంగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట, ప్రభాతవార్త :** శనివారం నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయా ఎ ˇ న ు ల న ు వరిశీలించారు. నమీకృత సముదాయం ఆవరణలో మొక్కలను, శాఖల వారీగా కేటాయించిన గదులను కలెక్టర్ పరిశీలించారు .పనులు వేగం పెంచాలని ఆగస్టు మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పర్యటన ఉన్నందున అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో మొదటిసారిగా సోలార్ సిస్టం తో ప్రారంభానికి సిద్ధమవుతున్న సమీకృత కలెక్టరేట్ సూర్యాపేట జిల్లా ఒకటే అని కలెక్టర్ తెలిపారు. మొదటి అంతస్తులోని మీటింగ్ హాలు, గదులను పరిశీలించి పై అంతస్తులు జరుగుతున్న సోలార్ పనులను కలెక్టర్ పరిశీలిం చారు. కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఎస్ సి నరసింహ నాయక్,ఈఈ యాకూబ్,డివైఇ పవన్ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ భవన నిర్మాణానికిచీ 4.25కోట్ల నిధుల మంజూరుకు మంత్రి హామీ

### -మంత్రిని సన్మానించిన మార్కెట్ చైర్మన్ రాజేందర్రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:** పట్టణంలోని పాత మార్కెట్ కమిటీ భవన సముదాయ ప్రాంతంలో నూతన మార్కెట్ కమిటీ భవన నిర్మాణానికి రూ.4.25కోట్ల నిధుల మంజూరుకు రాష్ట్ర మంత్రి నిరంజన్రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు భువనగిరి మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రంలోని మోడల్ మార్కెట్గా స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి సహకారంతో తీర్చిదిద్దాలని లక్ష్యంతో భవన నిర్మాణానికి రూ.4.25కోట్ల నిధులకై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో మార్కెట్ చైర్మన్ హైదరాబాదులో వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి వినతిపత్రంపై ఎండాస్మెంట్ చేశారు. మార్కెట్ యార్డులో గత 50 ఏళ్ల క్రితం నిర్మించిన మార్కెట్ భవనం శిధిలావస్థకు చేరడంతో కార్యాలయాన్ని గోడౌన్ గెస్ట్ హౌస్లోకి మార్చారు. అనంతరం ఆ భవనాన్ని కూల్చివేసి ఆ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని ఇటీవల చైర్మన్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ సమావేశమై తీర్మాణం చేసి ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది.